బడిదేవరకొండపై మైనింగ్ లైసెన్స్ రద్దు చేయాలి

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : బడిదేవర కొండపై గ్రానైట్ మైనింగ్ అన్ని అనుమతులతోనే జరుగుతున్నట్లు మైనింగ్ జిల్లా అధికారి సెప్టెంబర్ 15న ప్రకటన విడుదల చేశారని, ఆ ప్రకటనలో ఈ క్రింది ఆరు తప్పులు చేసినట్లు అంగీకరించి ఉందని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.కృష్ణమూర్తి పేర్కొన్నారు. సోమవారం ఏపీ రైతు సంఘం, ఆదివాసి గిరిజన సంఘం నాయకులు పార్వతీపురం మన్యం జిల్లా కలక్టర్ ఎన్.ప్రభాకర్ రెడ్డికు వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఎం.కృష్ణమూర్తి మాట్లాడుతూ బడిదేవర కొండపై గ్రానైట్ త్రవ్వకాలకు ప్రజాభిప్రాయ సేకరణ సభ నిర్వహించలేదని, ప్రజాభిప్రాయ సేకరణ చేయకుండా గ్రానైట్ లీజు లైసెన్స్ ఇవ్వడం మొదటి తప్పనీ అందులో భాగంగా సీల్ట్ సిడిమెంట్ ప్రవాహాన్ని ఆపడానికి మైనింగ్ అధికార్లు ఇప్పుడు ప్రకటించడం అన్యాయమని వాపోయారు. ఇంత వరకు కంపెనీ రూల్స్ ఉల్లంగించి గ్రానైట్ పనులు జరిగినట్టు అంగీకరించినట్టు రుజువైందని తెలిపారు. రూల్స్ ఉల్లంఘించి సంవత్సరంగా మైనింగ్ జరుగుతుంటే మైనింగ్ డిపార్ట్మెంట్ ఆపకపోవడం ఇది రెండో తప్పని అన్నారు. సిల్ట్ సిడిమెంట్ ప్రవాహాన్ని ఆపడానికి వర్కింగ్ పిట్ లేకపోవడం వలన గ్రానైట్ సిల్ట్ వెలగవలన చెరుపుకు చేరి అందులో కూరుకుపోయి పాడి బంగారి దొర మరణానికి బడిదేవరకొండపై గ్రానైట్ మైనింగ్ కారణమని అంగీకరించినట్లు కదా అని ప్రశ్నించారు. బంగారుదొర చనిపోయినా మైనింగ్ డిపార్ట్మెంట్, తవ్వకాల ఓనరు పై ఎందుకు కేసు పెట్టి, అరెస్ట్ చేయలేదని, ఆ విషయాని పత్రికలకు ఎందుకు తెలియచేయలేదని నిలదీశారు. పాడి బంగార్ దొర కుటుంబానికి నష్టపరిహారం ఇవ్వకుండా అధికారులు మూడో తప్పు చేశారని ఆయన అన్నారు. లైసెన్స్ ఇచ్చిన చోట సరిహద్దు రాళ్ళు పాతలేదని ఇప్పుడు మైనింగ్ డిపార్ట్మెంట్ ప్రకటించడం, దానికి మైనింగ్ డిపార్ట్మెంట్ అంగీకరించడం నాలుగో తప్పని, అది మా రిజర్వ్ ఫారెస్టు, ప్రభుత్వ భూమి ఎక్కడ ఉందో సరిహద్దులు చూపమని ఫారెస్ట్ అధికార్లు ఎంత మొత్తుకున్నా పట్టించుకోకపోవడం విడ్డూరమని అన్నారు. ఫారెస్టు డిపార్ట్మెంట్ అభ్యంతరాలను నివృత్తి చేసి అనుమతులు ఇవ్వొచ్చని హై కోర్టు ఆర్డర్ ఇచ్చినప్పటికీ, ఫారెస్ట్ అధికార్ల అభ్యంత రాలు పట్టించుకోకుండా మైనింగ్ అనుమతులు ఇవ్వడం ఐదో తప్పని, గిరిజనులకు డి పట్టాలు, ఆర్ఎస్ఆర్ పట్టాలు ఇచ్చిన భూములు గ్రానైట్ మైనింగ్ కంపెనీ ఆక్రమించలేదని మైనింగ్ డిపార్ట్మెంట్ సర్టిఫికెట్ ఇవ్వడంపై రెవెన్యూ, ఫారెస్ట్ అధికార్లు వచ్చి గిరిజనులకు ఇచ్చిన భూములు గ్రానైట్ కంపెనీ ఆక్రమణకు గురైందోలేదో నిజాన్ని దాచిపెట్టిడడం ఆరో తప్పని అన్నారు. మైనింగ్ అధికార్లు, రెవెన్యూ అధికార్లు, పర్యావరణ అధికార్లు, అందరూ తెలిసి చేసిన తప్పులేనని ఇలా తప్పులపై తప్పులు చేసి గిరిజనుల ప్రాణాలతో, హక్కులతో, ప్రకృతి వనరులతో ప్రభుత్వం, అధికారులు చెలగాటం ఆడుతున్నారని తెలిపారు. గత సంవత్సర కాలం నుండి బడిదేవరకొండ రక్షణకై దఫా దఫా పోరాటాల క్రమంలో నిర్బంధ దాడులను సైతం ప్రజలు, గిరిజనులు ఎదుర్కొని నిలిచారని కనుక, తమరు కలుగచేసుకొని తక్షణమే బడిదేవరకొండపై గ్రానైట్ మైనింగ్ ఆపేయాలని, లీజు లైసెన్స్ రద్ద చేయాలని, అధికారులపై చర్యలు తీసుకోవాలని, పాడి బంగారి దొర మరణానికి కారణమైన గ్రానైట్ మైనింగ్ ఓనరును అరెస్టు చేయాలని, పాడి బంగారి దొర కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని కలక్టరును కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కె.రామస్వామి, జిల్లా కమిటీ సభ్యులు పి.రాము, వరాలు, లక్ష్మణ, చంటి, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

గిరిజన గ్రామాల్లో యుద్ధ ప్రాతిపదికన రహదారులు నిర్మించాలి

సీపీఐ డివిజన్ కార్యదర్శి జుత్తుక కుమార్ డిమాండ్

విశాలాంధ్ర - రంపచోడవరం : అల్లూరి జిల్లా రంపచోడవరం నియోజకవర్గం వైరామవరం మండలం గాలిపాడు గ్రామపంచాయతీ పరిధిలో గల పులుసుమామిడి నుండి మునగల పూడి వరకు బూరుగుపాలెం నుండి చందుర్తి వరకు రోడ్లు నిర్మించాలని ఈరోజు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఐటీడీఏ పీవోకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ రంపచోడవరం ఏడు మండలాల పరిధిలో చాలా గ్రామాల్లో నేటికీ రోడ్లు లేక ప్రజలు చాలా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వర్షాకాలం వస్తే విద్యార్థులు స్కూలుకు వెళ్లలేక చదువు కూడా మానేస్తున్నారని అనారోగ్యం పాలైన వారు ఆసుపత్రికి కూడా వెళ్లలేని స్థితిలో ఉన్నారని కుమార్ అన్నారు. ఐటిడిఏ పిఓ సమస్యలపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలని పరిస్థితులపై అవగాహన వస్తేనే సమస్యలు పరిష్కారం అవుతాయని కుమార్ అన్నారు. గ్రీవెన్స్ లో గత రెండు సంవత్సరాల నుండి ప్రజలు అర్జీలు పెట్టడమే తప్ప ఒక్క సమస్య కూడా పరిష్కారమైన దాఖలా లేవని కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. పులుసు మామిడి నుండి మునగనపూడి వరకు బురుగుపాలెం నుండి చందుర్తి వరకు రోడ్లు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అన్నారు లేనిపక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో రోడ్ల నిర్మాణం జరిగేంత వరకు ఆందోళన చేపడుతామని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యురాలు గోము దుర్గ అడ్డతీగల మండల కార్యదర్శి తమదాల కృష్ణారెడ్డి శ్రీనివాస్ రెడ్డి మరియు ఆరు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

మొక్క జొన్న పంటలో మెలకువలు పాటిస్తే అధిక దిగుబడులు సాధ్యం

విశాలాంధ్ర - చింతపల్లి : మొక్క జొన్న పంట పై మెలకువలు పాటించినట్లయితే అధిక దిగుబడులు సాధించవచ్చునని విశాఖపట్నం సీనియర్ జాతీయ గణాంక (స్టాటిస్టికల్) అధికారి ఎన్ డేవిడ్ రాజు అన్నారు. సోమవారం చింతపల్లి మండలంలో స్థానిక మండల వ్యవసాయ అధికారి టి మధు సూదన రావు ఆధ్వర్యంలో చౌడుపల్లి గ్రామంలో పర్యటించారు. ఈ మేరకు మొక్కజొన్న పంట ప్లాట్ వెరిఫికేషన్ చేసుకుని పంట కోత ప్రయోగాన్ని పరిశీలించారు. ఈ సందర్భం ఆయన మాట్లాడుతూ మొక్క జొన్న పంట సాగులో రైతులు వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలు పాటించాలని, తద్వారా పంటకు సంబంధించిన మెలకువలు పాటించాలన్నారు. మొక్క జొన్న పంట సాగును 5 5 ప్లాట్ విస్తీర్ణం లో సాగు చేయాలన్నారు. ఈ క్రమంలో ఎకరానికి 26.05 కిలోల విత్తనం వేసినట్లయితే సుమారుగా ఎకరానికి 4,220 కిలోలు పంట దిగుబడి సాధించవచ్చునని సూచించారు. ఈ కార్యక్రమం లో చింతపల్లి ఏ ఎస్ ఓ జి రాంబాబు, ఎస్ బి ఐ ఇన్సూరెన్స్ సూపర్ వైజర్ ఆర్ శివ , విహెచ్ ఏ,ఏశోభన్ బాబు, రాజు, రైతు కంట వెంకట రమణ తో పాటు గ్రామస్తులు, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

సీఎం చంద్రబాబునాయుడును కలసిన గిడ్డి ఈశ్వరి

విశాలాంధ్ర - కొయ్యూరు : విశాఖపట్నంలోని నో వోటల్లో రెండు రోజుల పాటు జరగనున్న ఈ గవర్నెన్స్ కార్య క్రమంలో పాల్గొనేందుకు వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును ఎయిర్పోర్ట్లో పాడేరు మాజీ ఎమ్మెల్యే టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి గిడ్డి ఈశ్వరి మర్యాదపూర్వకంగా కలసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పాడేరు నియోజకవర్గంలో వివిధ సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకు వెళ్లారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రెండు రోజుల పాటు జరిగే ఈ గవర్నెన్స్ ప్రోగ్రాంలో విక్షిత్ భారత్ లో భాగంగా ఏఐ సైబర్ సెక్యూరిటీ పౌర సేవలు అగ్రీ స్టాక్ వంటి అంశాలపై చర్చించు నున్నారని ఆమె తెలియజేశారు.

దుర్గమ్మ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలి

అరకు మాజీ ఎంపీ, వైసిపి పార్టీ రాష్ట్ర కార్యదర్శి గొడ్డేటి మాధవి

విశాలాంధ్ర - కొయ్యూరు : దేవి శరన్నవరాత్రులు ఉత్సవాలలో భాగంగా భక్తులందరికీ అమ్మవారి ఆశీస్సులు ఉండి ప్రజలందరూ సుభిక్షంగా సంతోషంగా ఉండాలని అరకు మాజీ ఎంపీ వైసీపీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గొడ్డేటి మాధవి కోరారు. సోమ వారం నుండి ప్రారంభం కానున్న దేవి శరన్నవ రాత్రులు ఉత్సవాలలో భాగంగా మండలంలో అరకు మాజీ ఎంపీ స్వగ్రామమైన శరభన్నపాలెం గ్రామంలో కొలువైయున్న దుర్గమ్మ అమ్మవారిని దర్శించుకొని కుటుంబ సభ్యులతోప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాధవి మాట్లాడుతూ హిందూ మతంలో దసరా ఉత్సవాలను 9 రోజులపాటు భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి అమ్మవారిని ఆరాధించడం జరుగుతుందని తెలిపారు. అమ్మవారి కరుణ కటాక్షాలు భక్తులందరిపై ఉండి ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో సుఖంగా ఉండాలని అమ్మవారిని కోరుకోవడం జరిగిందన్నారు. అదేవిధంగా రైతులుకు పంటలు బాగా పండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైసిపి పార్టీ నేత గొడ్డేటి మహేష్, గ్రామస్తులు భక్తులు అధిక సంఖ్యలో భవానీలు పాల్గొన్నారు.

ప్రారంభమైన దసరా ఉత్సవాలు

విశాలాంధ్ర - మోతుగూడెం : మోతు గూడెం గ్రామంలో శ్రీలక్ష్మీగణపతి ఆలయ ప్రాంగ ణంలో శ్రీశ్రీశ్రీ కనక దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్స వాలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఏపీ జెన్కో ఇన్చార్జ్ చీఫ్ ఇంజనీర్ చిన కామేశ్వరరావు దంప తులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వ హించారు. మొదటి రోజు అమ్మవారు శ్రీ బాలత్రిపుర సుం దరీ దేవిగా దర్శనమిచ్చారు. ప్రతి సంవత్సరం ఈ ఉత్స వాలను ఆలయ కమిటీ వారు అత్యంత వైభవంగా నిర్వ హిస్తారు. ఈ సంవత్సరం మరింత వైభవంగా నిర్వ హించాలని నిర్ణయించారు. ఈ దుర్గాదేవి శరన్నవ రాత్రుల్లో ప్రతి రోజు అన్న దాన కార్యక్రమం నిర్వహించ తలపెట్టారు. అందులో భాగంగా మొదటిరోజు భక్తులకు అన్న సమారాధన కార్యక్రమం నిర్వ హించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో మోతు గూడెం మరియు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

వ్యక్తిగత పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం : ఎంపీటీసీ విజయ

విశాలాంధ్ర - దుంబ్రిగుడ : వ్యక్తిగత పరిశు భ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యమని ఎంపిటిసి విజయ అన్నారు. మండలంలోని కించు మండ పంచాయితీ కేంద్రంలో వైద్యాధి కారి రాంబాబు ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరానికి ముఖ్యఅతిథిగా ఎంపీటీసీ విజయ పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా పంచాయతీ కేంద్రంలో ఉన్న గిరిజనులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందు మాకులు పంపిణీ చేశారు. అనంతరం ఎంపీటీసీ విజయ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. వారి వారి నివాస గృహాల పరిసరాలు చుట్టూ పరిశుభ్రంగా ఉంచినప్పుడే ఎటువంటి జబ్బు జ్వరాలు రాకుండా ఉంటాయని చెప్పారు. ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో ప్రతి ఒక్కరూ పాల్గొని ఎటువంటి జబ్బు జ్వరాలు ఉన్న రక్త పరీక్షలు చేయించుకుని ఉచితంగా అందిస్తున్న మందు మాకులను వినియోగించుకోవాలని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ మండల నాయకులు చిరంజీవి, హెల్త్ అసిస్టెంట్ లోవరాజు, ఏఎన్ఎంలు, ఆస కార్యకర్తలు, అంగన్వాడి టీచర్లు గిరిజనులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు మంజూరు చేయాలి

విశాలాంధ్ర- దుంబ్రిగుడ : మండలంలోని సాగర పంచాయతీ అడపవలస గ్రామంలో సిసి రోడ్డు మంజూరు చేయాలని పీసా కమిటీ అధ్యక్షులు, కార్య దర్శులు సూర్యనారాయణ, రామ్మూర్తి ఎంపీడీవోకు సోమ వారం వినతి పత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ అడపా వలస గ్రామంలో ప్రధాన రోడ్డు సీసీ రోడ్డు నుంచి అంగన్వాడి వరకు సు మారు 300 మీటర్ల వరకు సీసీ రోడ్డు లేక అంగ న్వాడి వెళ్లే చిన్నారులు, గ్రామస్తులు వర్షాకాలంలో తీవ్ర ఇబ్బ ందులు పడుతున్నారని చెప్పారు. ఇరువైపుల పొదలు ఉండడంతో విష సర్పాలు, పురు గులు వంటి జీవులతో భయాందోళన చెందు తున్నారని, ఈ విషయంపై అధికారులు స్పందించి మంజూరు చేయాలన్నారు.

హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణా అనుమతులు రద్దు చేయాలి

విశాలాంధ్ర - అనంతగిరి : మండల కేంద్రంలో హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణా అనుమతులు జి.ఒ నెంబర్లు అదానీ 51, నవయుగ 13 జి.ఒ లను రద్దు చేయాలని కాల్లెజి గ్రౌండ్ నుండి అనంతగిరి సెంటర్ మీదుగా తహాశీల్దర్ కార్యాలయంలో మహాధర్నా ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో హైడ్రో పవర్ ప్రాజెక్ట్ వ్యతిరేక పోరాట కమిటీ పర్యవేక్షణలో టోకురు సర్పంచ్ కిల్లో మోస్య మజ్జి సురేష్ కుమార్ అధ్యక్షతన మహాధర్నా జరిగింది. ముఖ్య అతిథువలుగా పాల్గొన్న గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో.సురేంద్ర, అనంతగిరి జడ్పిటిసి దీసరి గంగరాజు ఈ సందర్భంగా గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో.సురేంద్ర మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో గిరిజనుల అనుమతులు లేకుండా గిరిజన చట్టాలను హక్కులను ధ్వంసం చేస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగం కల్పించిన చట్టాలను ఉల్లాంఘించి ప్రైవేట్ కంపెనీలు, అదానీ, నవయుగ కంపెనీలకు ధారాదత్తం చేస్తున్నారు. అనంతగిరి మండలంలో నిమ్మలపాడు కాల్సైట్ మైనింగ్ బిర్లా కంపెనీ తవ్వకాలు చేపట్టినప్పుడు సమత జడ్జిమెంట్ 1997 సుప్రీంకోర్టు తీర్పు 5 షెడ్యూల్ ఏరియాలో 1/70 చట్టాన్ని ఉల్లాంఘించి పీసా చట్టాలను తుంగలో తొక్కి తవ్వడానికి చట్టావ్యతిరేకమన్ని గిరిజన ప్రాంతంలో ప్రభుత్వం కూడ గిరిజనేతర సంస్థగానే జడ్జిమెంట్ లో తీర్పు చెప్పింది. అక్రమ దారులకు ప్రైవేట్ కంపెనీలైన అదానీ నవయుగ కంపెనీలకు ఎలా కట్టబెడతరన్ని ఇప్పటికైనా అనుమతులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతగిరి జడ్పిటిసి దీసరి గంగరాజు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో 5 షెడ్యూల్ ప్రాంతంలో రాజ్యాంగంపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దాడి చేస్తున్నాయి.ఏ ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చిన గిరిజన చట్టాలను హక్కులను కాలా రాస్తూ తెగబడుతున్నారు. మనం గెలిపించుకొన్న ప్రజాప్రతినిధులు శాసనసభ్యులు, పార్లమెంట్ సభ్యులు మన చట్టాలు హక్కులు అమలుకై చట్టసభల్లో పోరాటం చేయాలి రాష్ట్ర ప్రభుత్వం కేబినెట్ లో అదానీ కంపెనికి జి.ఒ51, నవయుగ కంపెనీకి 13, నిర్మాణానికి అనుమతులు జారీ చేసిన కనీసం స్పందించక పోవడం దారుణం కూటమి ప్రభుత్వంలో అధికారంలో ఉన్న సియ్యారి దొన్నుదొర గారు టీడిపి అరకు నియోజకవర్గం ఇన్చార్జి విజయనగరం ఆర్.టి.సి చైర్మన్ గ్రామంలో పర్యటించి వినతి పత్రాలు తీసుకోవడం కాదు మన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి కలిసి ప్రత్యక్షంగా గిరిజనుల తరుపున వినతి పత్రాన్ని మన ముఖ్యమంత్రి గారికి ఇవ్వాలని నవయుగ కంపెనీలకు ధారాదత్తం చేస్తూ కొండలు గుట్టలు గిరిజనుల భూములు ఇవ్వడానికి బానిసలుగా ఉండకూడదు అని డిమాండ్ చేయడం జరిగింది. మాజీ మంత్రి వర్యులు శ్రీ కిడారి శ్రావణ్ కుమార్ గారు నేటికీ స్పందించకపోవడం బాధకారం గిరిజన మంత్రి గారు అరకు పర్యటనలో మాట్లాడుతున్నప్పుడు గిరిజన నాయకుడుగా కనీసం స్పందించక పోవడం దారుణం అన్నారు. ఎన్నికలే ఎజెండా కాదు గిరిజన చట్టాలు కనుమరుగు అవుతున్నప్పుడు ఏజెండగా పోరాటంలో కలిసి రావాలని డిమాండ్ చేయడం జరిగింది. గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పి.బాలదేవ్ మాట్లాడుతూ గిరిజనుల అనుమతులు లేకుండా గిరిజన గ్రామాల్లో సర్వే రాళ్ళు దిమ్మలు పాతిన నవయుగ కంపెనీల ఏజెంట్లుపై నవయుగ కంపెనీపై కేసులు నమోదు చేయాలని, గిరిజనుల జిరాయితి భూముల్లో అక్రమంగా చొరబడిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని, వారిపై ఎప్పుడూ కేసులు పెడతారో చెప్పాలని న్యాయం కోసం పోరాడుతున్న గిరిజన నాయకులపై మాత్రం కేసులు పెడతారా పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సివేరి గిరిజన సంఘం మండల అధ్యక్షుడు వేంగడ మాజీ సర్పంచ్ సోమెల.రూతు,అనంతగిరి సర్పంచ్ శిరగం.శ్రావణి,పెదకోట ఎంపిటిసి పాడి.రమేష్,బస్కీ సర్పంచ్ గెమ్మెల.చినబాబు సుంకర మెట్టు సర్పంచ్ కిల్లో.రామన్న అరకు వైస్ ఎంపిపి సోమేల.నాగులు సిపిఎం నాయకులు దీసరి దేముడమ్మ మహిళా సంఘం నాయకులు పోరాట కమిటీ నాయకులు మజ్జి.కృష్ణంరాజు.పాంగి.బొంజుబాబువరశురామ్ ఆదివాసీ పరిరక్షణ సమితి అధ్యక్షుడు సోమెల స్వామి బి చంటి సొలెపు లచ్చన్న వార్డు మెంబర్లు పెషా కమిటీ సభ్యులు తదితరులు ప్రజలు పాల్గొన్నారు.

మా ఇంటి బిల్లు మాకు ఇప్పించండి సార్

విశాలాంధ్ర - బలిజిపేట : మా ఇంటి బిల్లు మాకు ఇప్పించండి సార్ అని బలిజిపేట ఎంపీడీవో శ్రీవాణికి వినతిపత్రం అందజేశారు వివరములకు వెళితే బలిజిపేట మండలం పెదపెంకి గ్రామంలో పూడి గంగమ్మ సురగాల చిన్నమ్మ తల్లి సురగాల రాధ సింగులూరు సత్యవతి సొరగాల కరుణమ్మ పెద్దింటి లక్ష్మి మహిళలకు గత ప్రభుత్వములో ఇల్లు మంజూరయ్యాయని వాటికి ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ పథకం కింద ఉపాధి హామీ పథకము నుండి ఒక ఇంటికి పునాదుల బిల్లు సుమారుగా 30000 రూపా యలు రావలసి ఉండగా మా గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్ మా మాస్టర్ నుండి వేరొక పేర్లు గల వ్యక్తులతో మస్టర్లు వేయించి 30000 రూపాయలు తీసుకున్నారని సుమారుగా మా గ్రామంలో 50 ఇల్లు మంజూరయ్య అని ఈ విధముగా వేరొక పేరుతో బిల్లులు తీసుకున్నారని ఎంపీడీవో శ్రీవాణికి వివరించి వినత పత్రం అందజేయగా ఆమె తదుపరి విచారణ జరిపి తగిన న్యాయం చేస్తానని తెలిపారు.

మా అన్నయ్యను రప్పించండి కలెక్టర్ గ్రీవెన్స్లో గిరిజనుడు ఫిర్యాదు

విశాలాంధ్ర - పాచిపెంట : పనుల కోసం వెళ్లి తప్పిపోయిన మా అన్నయ్య బద్నాన చిన్నారావును మా గ్రామానికి అప్పగించాలని పాచిపెంట మండలం ఎర్రడ్లవలస గ్రామానికి చెందిన బద్నాను జోగారావు సోమవారం నిర్వహించే కలెక్టర్ గ్రీవెన్స్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు చేపల చెరువు రొయ్యల చెరువు పనుల కోసం శ్రీకాకుళం జిల్లాకు చెందిన కృష్ణ అనే వ్యక్తి మా అన్నయ్యను పనుల కోసం తీసుకువెళ్లి ప్రకాశం జిల్లా టంగు టూరులో ఉన్నట్లు తమకు సమాచారం ఇచ్చారని తెలిపారు. అయితే నిరక్షరాస్యుడైన మా అన్నయ్య తప్పిపోయి జమ్ము పోలీస్ స్టేషన్లో కస్టడీలో ఉన్నట్లు తమకు పాచిపెంట ఎస్సై ద్వారా సమా చారం అందిందని తెలిపారు .నిరక్షరాస్యులు మేము అంత దూరం వెళ్ళలేనని వెళ్లేందుకు ఆర్థిక స్తోమత కూడా లేదని అంత దూరం వెళ్లి తీసుకురాలేమని హిందీ కూడా మాట్లాడడం రాదని గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేశారు. ఇప్పటికే మా అన్నయ్య ఆచూకీ కోసం రెండు సార్లు గ్రీవెన్స ఫిర్యాదు చేశామని ఇంత వరకు అన్నయ్య ఆచూకీ తెలియలేని స్థితిలో ఉన్నామని ఫిర్యాదుల పేర్కొన్నట్లు తెలిపారు కలెక్టర్ గారు స్పందించి మా అన్నయ్య చెన్నారావు తిరిగి మాకు అప్పగించేలా చర్యలు చేపట్టాలని కోరునట్లు తెలిపారు.

గుజరాత్ హైకోర్ట్ జడ్జిని కలిసిన జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి

విశాలాంధ్ర - పార్వతీపురం : పార్వతీపురం నివాసి,గుజరాత్ హైకోర్ట్ జడ్జిగా ఉన్న జస్టిస్ చీకటి మానవేంద్రనాద్ రాయ్ ను పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి సోమ వారం నాడు ఆయన స్వగృహం నందు మర్యాద పూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేసారు. కొద్దిసేపు జిల్లాలో శాంతి భద్రతలపై, పలుఅంశాలపై మాట్లాడారు. హైకోర్టు జడ్జిను కలిసిన ఎస్వీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు గుజరాత్ హైకోర్టు జడ్జి జస్టిస్ చీకటి మానవేంద్రనాథ్ రాయ్ను శ్రీవెంకటేశ్వర ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చింతల చలపతిరావు, అధ్యాపకులు సోమవారం ఉదయం మర్యాద పూర్వకంగాఆయన స్వగృహములో కలిసి పుష్పగుచ్ఛెంను అందజేశారు. హైకోర్టు జడ్జి మానవేంద్రనాథ్ మాట్లాడుతూ తాను ఎస్వి డిగ్రీ కళాశాలలో ఐఆర్ పిఎం మొదటి బ్యాచ్ విద్యార్థినని, అప్పటి రోజులను, కళాశాల అధ్యాపకులను గుర్తుచేసుకున్నారు. కళాశాలగూర్చి, కళాశాల ప్రగతిగూర్చి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులలో కంప్యూటర్ పరిజ్ఞానం పెంచడంతో పాటు, కళాశాలలో క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించాలని తెలిపారు. కళాశాల అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రిన్సిపాల్ డాక్టర్ చలపతిరావు సేవలను కొనియాడారు. కళాశాలలో మౌలిక వసతులు, తదితర సదుపాయాలు కల్పించడంలోను, ఇతర సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకొనివస్తే వాటిని ప్రభుత్వ దృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కారానికి చేస్తానన్నారు. జిల్లాస్థాయిలో కలెక్టర్ దృష్టికి కూడా తీసుకొని వెళ్లి సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. కళాశాలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయాలని కోరారు. అక్టోబర్ నెలలో జరగనున్న కళాశాల 50వ వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రావాలని ప్రిన్సిపాల్, అధ్యాపకులు విజ్ఞప్తిచేయగా తప్పనిసరిగా వస్తానని తెలిపారు. కళాశాల పూర్వవిద్యార్థిగా ఏదో సందర్భంలో కళాశాలను కూడా పరిశీలిస్తానని తెలిపారు.

జిల్లా ఎస్పీ మాధవ్ రెడ్డి ఆధ్వర్యంలో పిజిఆర్ఎస్

విశాలాంధ్ర - పార్వతీపురం : మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి జిల్లానలు మూలల నుంచి 13 మంది ఫిర్యాదు దారులు రాగా వారి నుండి అర్జీలను స్వీకరించి, అర్జీదారులతో ముఖా ముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించారు. చట్ట పరిధిలో పరిష్కారం చేయాలని సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులను ఆదే శించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీతో పాటు డిసి ఆర్బీసిఐ ఆదాం, సిసిఎస్ సిఐ అప్పారావు, సిబ్బంది పాల్గొన్నారు.

కొలువైన దుర్గమ్మ

విశాలాంధ్ర - జియ్యమ్మవలస : దసరా దేవీ నవరాత్రుల ఉత్సవాల కార్యక్రమం లో భాగంగా తొలిరోజైనా సోమవారం దుర్గమ్మ మండపంలోబాల త్రిపురా సుందరీ అవతారంలో కొలువైంది. వివరలలోకి వెళితే దుర్గా నవరాత్రుల కార్యక్రమం పురస్కరించుకొని మండలంలో గల పెద బుడ్డిడి గ్రామంలో రామాలయం వద్ద యువకుల ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న శరన్నవరాత్రుల కార్యక్రమం సోమవారం ఉదయం డప్పు వాయిద్యాల మధ్య అమ్మవారిని వేదపండితుల మంత్రో చ్చారణాల మధ్య విగ్రహాన్ని మండపంలో మహిళలు యువత జై దుర్గమ్మ జై జై దుర్గమ్మ నినాదాల మధ్య ప్రతిష్టింపజేశారు. ఈ ఉత్సవ కార్యక్రమాలు 9 రాత్రులు జరుగుతాయని ఉత్సవ కమిటీ నిర్వాహకులు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు మహిళలు అధిక సంఖ్యలో యువకులు పాల్గొన్నారు.

పిజిఆర్ఎస్కు వచ్చే అర్జీదారులకు 5 రూపాయలకే భోజన సదుపాయం

విశాలాంధ - పార్వతీపురం : పిజిఆర్ ఎస్కు జిల్లా కలెక్టరేట్ వద్దకు వచ్చే అర్జీదా రులకు 5 రూపాయలకే భోజన సదుపాయాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి తెలిపారు. ప్రతీ సోమవారం పిజిఆర్ఎస్కు ఎంతోమంది అర్జీదారులు వ్యయ ప్రయాసల కోర్చి చాలా దూరం నుంచి వస్తుంటారన్నారు.

ఎన్సీఎస్ షుగర్ ఫ్యాక్టరీని తెరిపించాలి : ఎమ్మెల్యే బొనెల విజయచంద్ర

విశాలాంధ్ర - పార్వతీపపురం : సీతానగరం మండలంలోని లచ్చయ్యపేట ఎన్సిసి షుగర్ ఫ్యాక్టరీని తెరిపించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర కోరారు. సోమవారం జరిగిన అసెంబ్లీ సమావేశంలో చెరకు రైతుల సమ స్యలపై ఎమ్మెల్యే విజయచంద్ర ప్రస్తావించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్వతీపురం నియోజక వర్గంతో పాటు బొబ్బిలి నియోజకవర్గంలోని రైతులు అధికంగా చెరకును పండించేవాళ్ళనీ, ఈప్రాంతంలో ప్రధానవాణిజ్య పంటగా రైతులు భావించేవారని తెలిపారు. ఈప్రాంతాలకు చెందిన చెరకు రైతులంతా కర్మాగారాన్ని దృష్టిలో పెట్టుకొని పెద్ద ఎత్తున చెరుకును పండించే వారని తెలిపారు. అప్పట్లో ఎన్సీఎస్ షుగర్ ఫ్యాక్టరీకి సుమారుగా రెండు లక్షల టన్నుల కు పైగా చెరకు ఉత్పత్తి అయ్యేదన్నారు. గత వైసిపి ప్రభుత్వ పాలనలో ఎన్సీఎస్ సుగర్ ఫ్యా క్టరీ మూసివేయడం జరిగిందని, ఇది చాలా బాధా కరమైన విషయ మ న్నారు. వైసీపీ ప్రభుత్వ పాలనలో ఎన్సిఎస్ షుగర్ ఫ్యాక్టరీలో పనిచేసిన సీనియర్ ఉద్యోగులకు పిఎఫ్ గాని, గ్రాడ్యుటీ ఇతర బకాయిలు చెల్లించక పోవడం అన్యాయ మ న్నారు. ఈఫ్యాక్టరీలో పని చేసిన పిఎఫ్ హెూల్డర్స్, సీనియర్ ఉద్యోగులు ఎవరైతే ఉన్నారో వాళ్లలో ఒక్కొ క్కరుగా మృతి చెందుతు న్నారని, వాళ్ళ కుటుంబాలకు ఎటువంటి బెనిఫిట్స్ రావడం లేదని, దీంతో వాళ్ళ కుటుంబాలు వీధిన పడుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. చెరకు రైతులు, ఫ్యాక్టరీ ఉద్యోగులు ఇబ్బందులు పడకుండా ఉండాలంటే ఎన్సిసి చక్కెరఫ్యాక్టరీని తిరిగి పున ప్రారంభించాలని కోరారు. ఫ్యాక్టరీ మూత పడడానికి గల కారణాలు తెలుసు కోవడానికి ప్రత్యేక కమిటీని వేయించాలని, చెరకు రైతుల, ఫ్యాక్టరీ ఉద్యోగుల కుటుంబాలను ఆదుకోవడానికి చర్యలు తీసుకోవాలని కోరారు. చెరకు సమస్యలపై సంబంధిత శాఖ మంత్రికి కూడా విన్నవించడం జరిగిందన్నారు. ఈఅసెంబ్లీ సమావేశం వేదికగా స్పీకర్ ద్వారా సంబంధిత మంత్రికి, అలాగే సంబంధిత షుగర్ కేన్ అధి కారులకు, కార్మికశాఖ అధికారులకు వేడుకున్నది ఒక్కటే అని, అది మా పార్వతీపురం నియోజకవర్గ ప్రాంతంలో ఉన్న ఎన్సిఎస్ షుగర్ ఫ్యాక్టరీ తెరవడానికి, అందులో పని చేసిన సీనియర్ ఉద్యోగులకు పిఎఫ్ గ్రాడ్యుటీ మంజూరు, ఉద్యో గులను కొనసాగించ దానికి జాయింట్ ఇన్స్పెక్షన్ కోసం సంబంధిత మంత్రి, షుగర్ కేన్, కార్మిక శాఖ అధికారులు వచ్చి పరిశీలించాలని కోరారు.

గిరిజన వారపు సంతల్లో వైద్య శిబిరాలను గిరిజన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - పార్వతీపురం : పార్వతీపురం రెవిన్యూ డివిజన్ పరిధిలోని మారుమూల గిరిజన ప్రాంత ప్రజలకు వైద్య సదుపాయాలు అందించడానికి గిరిజన వారపు సంతల్లో వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని పార్వతీపురం సబ్ కలెక్టర్ ఆర్. వైశాలి వైద్యాధికారులను ఆదేశించారు. సంతలకు విచ్చేసే ప్రజల ఆరోగ్య అవసరాల దృష్ట్యా రక్తపరీక్షలు నిర్వహించాలని, అందులో వ్యాధులు గుర్తించిన పక్షంలో ఉచిత వైద్య సేవలు మరియు మందులు అందించాలన్నది జిల్లా కలెక్టర్ యొక్క లక్ష్యమని ఆమె వివరించారు. అదేవిధంగా మలేరియా, టైఫాయిడ్, చికెన్ గున్యా వంటి సీజనల్ వ్యాధులు రాకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. డివిజన్ పరిధిలోని 8 మండలాల్లో 10 సంత ప్రదేశాల్లో వైద్య శిబిరాలు నిర్వహించాలని ఆమె పేర్కొన్నారు. గ్రామ, మండల స్థాయిలో ముందుగానే సమాచారం ఇచ్చి రోగులు శిబిరాలకు హాజరయ్యేలా చూడాలని కోరారు.

ఉర్లాకులపాడు పంచాయతీ ఏర్పాటు చెయ్యండి : పీఓకి గిరిజనులు వినతి

విశాలాంధ్ర - రాజవొమ్మంగి : రాజవొమ్మంగి మండలం మారేడుబాక పంచాయతీ ఉర్లాకులపాడు గ్రామాన్ని కోసూరివారివీధి, జి శరభవరం గ్రామాలతో కలిపి కొత్త పంచాయతీ ఏర్పాటుచెయ్యాలని ఆయా గ్రామాలకు చెందిన గిరిజలు, మాజీ జెడ్పిటిసి కోసురి బుజ్జి చిన్నలమ్మ ఆధ్వర్యంలో సోమవారం ఐటిడిఏ పిఓను కలిసి వినతి పత్రం అందజేశారు, జడ్పీటీసీ బుజ్జిచిన్నలమ్మ మాట్లాడుతూ ఏలేశ్వరం నర్సీపట్నం మెయిన్ రోడ్ లో ఉర్లాకులపాడు గ్రామం ఉందని,ఆ గ్రామం ప్రక్కనే కోసూరివారివీధి, జి.శరభవరం గ్రామాలు ఉన్నాయని, ఈ మూడు గ్రామాలకు పంచాయతీ కేంద్రం మారేడుబాక అని,అక్కడకు వెళ్లాలంటే శరభవరం గ్రామస్తులకు 30కిమీ దూరమని, ఉర్లకులపాడు గ్రామస్తులకు 26కి మీ దూరమని తెలిపారు,ఈ పంచాయితీ కేంద్రానికి చేరుకోవాలంటే ఎటువంటి రవాణా సౌకర్యం లేని లోతట్టు ప్రాంతంలో ఉందని ఆటో,బస్సులు ఏమీ తిరగవని, పంచాయతీ అవసరాలకు వెళ్లాల్సి వస్తే బాడుగకు ఆటో వందలాది రూపాయలు చార్జీలు అవుతున్నాయని అన్నారు,మాజీ సొసైటీ అధ్యక్షుడు గణజాల తాతారావ్ మాట్లాడుతూ ఒక్కొక్క పనికి రెండు మూడు సార్లు సచివాలయం కు వెళ్లాలంటే 30కిమీ ప్రైవేట్ వాహనంపై వెళ్లాలంటే ఆర్థికంగా ఇబ్బంది అవుతుందని, మ్యాప్ ద్వారా ఆయా గ్రామాల పరిస్థితి ప్రాజెక్ట్ ఆఫీసర్ కు వివరించగా ప్రాజెక్ట్ ఆఫీసర్ సానుకూలంగా స్పందించారు, ఈ కార్యక్రమంలో కొచ్చా కాసులమ్మ కోసూరి మల్లిరెడ్డి, కోసూరి వీరబాబు, జోగిరెడ్డి,కాకూరి నూకాలమ్మ,రామిశెట్టి గంగ, కుమారి, కోసూరి విజయశాంతి, జీగటాపు దొంగబ్బాయి, మేలిన చిన్నరావు, ఆవూరి పెద్దబ్బాయ్, కోసూరి లోవ వీరవేంకటరెడ్డి, లక్ష్మణరెడ్డి, మల్లురెడ్డి, దౌనూరి రమణ, కోన అప్పలరాజు, అప్పలకొండ, కాకూరి బద్రి, పార్వతి, మేలిన కృష్ణవేణి, కోసూరి ఆదిలక్ష్మి, గంగరాజు, లోవకుమారి, రాజారెడ్డి,కాకూరి వెంకటలక్ష్మి, కోసూరి నూకరత్నం, రాంబాబు, వీరమణి, చిన్నెమ్మి, సీతమ్మ, లక్ష్మి, బుజ్జమ్మ, కోసూరి గోపీ, మంగరాజు, కోసూరి నాగేంద్ర, అశోక్, వీరబాబు, కృష్ణ, కార్తీక్, జర్త నాని, గణేష్, పండు, మంగా సాయి,లోత బాలరాజు కొచ్చా నూకరాజు, కాకూరి సూరిబాబు, కోసూరి మల్లమ్మ, కాకూరి లక్ష్మి, చెదల లోవకుమారి, లక్ష్మణ్ తదితర 200 మంది గిరిజనలు పాల్గొన్నారు.

అంబేద్కర్ స్టడీ సర్కిళ్ల ద్వారా ఉచిత శిక్షణ

జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకరరెడ్డి

విశాలాంధ్ర - పార్వతీపురం : అంబేద్కర్ స్టడీ సర్కిళ్ల ద్వారా నిరుద్యోగ ఎస్సీ,ఎస్టీ, బీసీ, ఓసీ యువతకు పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ ఇచ్చేందుకు అభ్యర్థుల నుంచి ఈనెల 24 నుంచి అక్టోబరు 6వరకు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.ఓఎన్.ప్రభాకరరెడ్డి తెలిపారు. తిరుపతి, విశాఖపట్నం కేంద్రాలుగా శిక్షణ ఉంటుందని, శిక్షణ కాలంలో అభ్యర్థులకు ఉచిత వసతి, భోజన సౌకర్యం కల్పిస్తారని సోమవారం ఓ ప్రకటనలో ఆయన తెలిపారు. ఐబీపీఎస్, ఆర్ఆర్బీ, ఎస్ఎస్సీ తదితర పోటీ పరీక్షలకు శిక్షణ ఇస్తారని, ఆసక్తి గల అభ్యర్థులు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. వీరికి ఆయా జిల్లా కేంద్రాల్లో అక్టోబరు 12న స్క్రీనింగ్ టెస్ట్ ఉంటుందన్నారు. మరిన్ని వివరాలకు 9949686306 నెంబరులో సంప్రదించాలని ఆయన సూచించారు.

ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులు గిరిజన అభ్యర్థులతో భర్తీ చేయాలి

విశాలాంధ్ర - బెలగాం : జిల్లాలోని గిరిజన సంక్షేమ గురుకుల కళాశాలల్లో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులు అర్హులైన గిరిజన అభ్యర్థులతో భర్తీ చేయాలని గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర ప్రధాన కార్యదర్శి పాలక రంజిత్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టర్ గారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రంజిత్ కుమార్ మాట్లాడుతూ అధ్యాపకులు లేకుండా చదువులెలా అని ప్రశ్నించారు. తక్షణమే అధ్యాపక పోస్టులు భర్తీ చేయాలని గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర ప్రధాన కార్యదర్శి పాలక రంజిత్ కుమార్ కోరారు. స్పందించిన జిల్లా కలెక్టర్ గిరిజన సంక్షేమ గురుకుల సొసైటీ రాష్ట్ర స్థాయి అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడుతూ అధ్యాపకుల నియామకాలు చేపడుతామని తెలిపారు. అలాగే ఐటిడిఏ నిధులు కేవలం గిరిజన సంక్షేమం కోసం మాత్రమే వినియోగించాలని, రెగ్యులర్ పిఓ, డీడీ నియామకం కోసం చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ఐటిడిఏ పాలక వర్గం సమావేశం ఏర్పాటు చేసి గిరిజన సంక్షేమం కోసం చర్యలు తీసుకోవాలని, రోడ్లు, త్రాగునీరు, పారిశుద్ధ్యం, ఆరోగ్యం తదితర సమస్యలు పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే రెగ్యులర్ డిఈఓ నియామకం, బదిలీ ఐన డ్వామా పీడీ ని రిలీవ్ చేయాలని కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ సంఘం నాయకులు కొండగొర్రి చిన్నారావు, కోలక మల్లేష్, జట్ల బంగార్రాజు పాల్గొన్నారు.

ఘనంగా దసరా ఉత్సవాలు

విశాలాంధ్ర - వి.ఆర్.పురం : అల్లూరి సీతారామరాజు జిల్లా మండల కేంద్రంలోని రాజుపేట కాలనీ గ్రామంలో శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా దసరా పండుగ సందర్భంగా విగ్రహ దాత ముత్యాల(బండి) ఏసు ,రాజేశ్వరి దంపతులు దుర్గాదేవి విగ్రహము సమర్పించగా అమ్మవారికి ఏర్పాటుచేసిన మండపంలో వేదమంత్రాలతో పురోహితులు దుర్గామాత విగ్రహాన్ని ఆసీనురాలని చేసి పూజలు నిర్వహించారు. సోమవారం ఉదయం నుండి గ్రామ ప్రజలు దుర్గామాతను దర్శించుకునిమొక్కు లు చెల్లించుకునిపూజలు నిర్వహించి కనకదుర్గా దేవి కృపకు పాత్రులు అయ్యారు. అలాగే మండలంలోని వ డ్డిగూడెం వీఆర్పురం శ్రీరామగిరి రేఖపల్లి తదితర గ్రామాలలో శ్రీ కనకదుర్గ మాత విగ్రహాలను మండపాలలో ఏర్పాటు చేసి భక్తజనులు పూజలు నిర్వహించారు. దుర్గామాతను దర్శించు కునేందుకు తరలివచ్చే భక్తజనులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆయా మండపాల కమిటీ సభ్యులు ఏర్పాట్లను చేశారు. శ్రీ కనకదుర్గ మాత విగ్రహ ప్రాంగణంలో విద్యుత్ దీపాలంకరణలతో దేదీ ప్యమానంగా అలంకరించారు అమ్మవారి సన్నిధి ప్రాంగణంలో బతుకమ్మ పండుగ సందర్భంగా ఆడపడుచులు పిల్లలు ఆటపాటలతో బతుకమ్మ పండుగ సంబరాలను నిర్వహిస్తున్నారు, ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, ఆలయ కమిటీ, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

సీతంపేట : మండల కేంద్రంలో శ్రీ శ్రీ సంతోషిమాత దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు 22వ తేదీ నుండి సోమవారం నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు ఘనంగా నిర్వహించబడునని వేద పండితుడు వేమకోటి సాయి కృష్ణ శర్మ తెలిపారు. సోమవారం దసరా ఉత్సవాల్లో భాగంగా పందిరి రాట వేసి ఉత్సవాలను ప్రారంభించారు. 9 రోజులు నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించబడును తెలిపారు.

పత్తి రైతుల బాధలు వర్ణనాతీతం

విశాలాంధ్ర - పాచిపెంట : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో గత రెండు రోజులుగా వర్షాలు పడటంతో పత్తి రైతులు తీవ్ర అవస్థలు పడుతున్నారు .చేతికి అందిన పత్తి పంట వర్షాలతో నేలపాలు కావడంతో పత్తి రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఆరుగాలం శ్రమించే పండించిన పంట చేతికి వచ్చే సమయానికి అకాల వర్షాలు పడటంతో పంట నేలపలవుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే చాలావరకు వర్షాల ప్రభావంతో చేతికిందిన పంట నేలపాలయందని ఇప్పుడు కూడా వర్షాలు పడటంతో చేతికిందిన ప్రతి పంట తో పాటు కాయలు కుళ్ళి పోయి పత్తి నాణ్యత తగ్గిపోతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాస్తో కోస్తో దక్కించుకున్న పత్తి పంటను కూడా ఆరపోసేందుకు వీలు కాకపోవడంతో రైతులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. మండలంలో ఈ ఏడాది సుమారు 2500 పైచిలుకు హెక్టార్ల విస్తీర్ణంలో పత్తి పంటను నాటినట్లు వ్యవసాయ శాఖ గణాంకాలు తెలియజేస్తున్నాయి. పత్తి పంటనే నమ్ముకుని పండించిన రైతుకు ఏడాది ప్రతి పంటకు పెట్టిన మదుపులు కూడా దక్కే పరిస్థితి లేదని ఆందోళన చెందుతున్నారు. సరిగ్గా చేతకొచ్చే సమయంలో వర్షాలు ప్రభావంతో తీవ్రంగా నష్టపోతున్నామని రైతులు కన్నీరు మున్నీరు అవుతున్నారు. ఏడాది సరిగ్గా పంట చేతికొచ్చే సమయంలో వరుణుడు కన్నెర్ర చేయడంతో ప్రతి పంటకు పెట్టిన మదుపులు కూడా దక్కే పరిస్థితి లేదని రైతులు అంటున్నారు.

స్వస్త్ నారి స్వశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యసేవలు

విశాలాంధ్ర - బెలగాం : స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ వైద్య శిబిరాల ద్వారా ప్రజలకు పూర్తి స్థాయిలో వైద్య సేవలు అందజేయాలని జిల్లా ఎన్.సి.డి ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు సూచించారు. సీతానగరం మండలం పెదంకలాం పిహెచ్సీలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని సోమవారం ఆయన పరిశీలించారు. అక్కడ ఏర్పాటు చేసిన వివిధ కౌంటర్ల వద్ద అందజేస్తున్న ఆరోగ్య పరీక్షలు, వైద్య సేవలు పరిశీలించారు. స్పెషలిస్ట్ వైద్యులు, వైద్యాధికారులు, ఆయుష్ వైద్య సేవల విభాగాలను తనిఖీ చేసి ఎంత మంది ప్రజలు వినియోగించుకున్నారు, ఆరోగ్య సమస్యలు, చికిత్సా వివరాలను పరిశీలించారు. మహిళల ఆరోగ్యం కోసం నిర్వహిస్తున్న ప్రత్యేక వైద్య శిబిరంలో ముఖ్యంగా దీర్ఘకాలిక వ్యాదులు బిపి, షుగర్, క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు, మహిళలు, కిశోర బాలికల్లో రక్తహీనత గుర్తించే పరీక్షలు, గర్భిణీలకు, పిల్లలకు వైద్య పరీక్షలు, పోషకాహార ఆవశ్యకత, ఆరోగ్య జాగ్రత్తలపై కౌన్సిలింగ్, క్షయ నిర్ధారణ పరీక్షలు, సికిల్ అనీమియా పరీక్షలు, పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు, ఆయుష్ వైద్య సేవలు,పిఎంజెఎవై సేవలు, పరిశుభ్రతపై అవగాహన శిబిరంలో అందించడం జరుగుతుంది. కార్యక్రమ వివరాలన్నీ ప్రోగ్రాం వారీగా వైద్య సిబ్బంది నమోదు చేయాలన్నారు. అందరినీ సమన్వయం చేసుకుంటూ షెడ్యూల్ ప్రకారం అక్టోబర్ 2వ తేదీ వరకు ఆయా పరిధిలో కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయాలని, ప్రజలు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ పి. శ్రీకాంత్, ఎపెడిమియాజిస్ట్ డా. కౌశిక్, ఆయుష్ వైద్యాధికారి డా. హేమాక్షి, స్పెషలిస్ట్ వైద్యులు డా. నిహారిక, డా. స్నిగ్ధ, డా. పావని, ఈఓ సూర్యనారాయణ, వైద్య సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు చట్టాలపై అవగాహన అవసరం

విశాలాంధ్ర - బెలగాం : పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి మాధవ్ రెడ్డి ఉత్తర్వుల ప్రకారం పార్వతీపురం సబ్ డివిజన్ ఎఎస్పీ అంకిత సురాన ఆదేశాల మేరకు పార్వతీపురం శక్తి టీమ్స్, పోలీస్ అధికారులు, సిబ్బంది పార్వతీపురం బైపాస్ రోడ్డులో ఉన్న సాయిరాం డిగ్రీ కళాశాల, భాస్కర్ డిగ్రీ కళాశాలలను సందర్శించి అందులో గల విద్యార్థులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్, పోక్సో చట్టాలు, సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, ఈగిల్ మరియు బాల్య వివాహాలు, డయల్ 112 సేవలపై అవగాహన కల్పించారు. జిల్లాలో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయడానికి శక్తి టీం ఆధునిక సాంకేతికతను వినియోగిస్తోందని తెలియచేస్తూ ప్రతి ఒక్క విద్యార్థిని తన యొక్క మొబైల్ ఫోన్లో శక్తి యాప్ రిజిస్ట్రేషన్ చేసుకుని అందులో ఉండే 11 ఫ్యూచర్స్ పై అవగాహన చేసుకుని ఆపద సమయంలో శక్తి యాప్ ఎలా వినియోగించుకోవాలో అవగాహన కల్పిస్తూ ప్రతి చోట ధైర్యంగా తమకు ఏ సమస్య వచ్చినా శక్తి యాప్ టోల్ ఫ్రీ నెంబరు 112 లేదా వాట్సాప్ నెంబర్ 7994385111 కి కాల్ చేయాలని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో పార్వతీపురం శక్తి టీం ఇంచార్జ్ మరియు ఎఎస్ఐ లెంక శ్రీనివాస రావు(1154), మహిళా కానిస్టేబుల్ ఎన్. పద్మ (492), శక్తి టీం 1 పార్వతీపురం సిబ్బంది పాల్గొన్నారు.

ఏరియా ఆసుపత్రి ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంపు

విశాలాంధ్ర - సీతంపేట : స్థానిక ఏరియా ఆసుపత్రి ఆవరణలో స్వస్థ నారి శక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి స్వప్నల్ పవర్ జగన్నాథ్ పాల్గొని ప్రారంభించారు. అందులో భాగంగా ఏరియా ఆసుపత్రిలో అన్ని వార్డులను పరిశీలించారు. ఈ మెడికల్ క్యాంపుకు 369 మంది రోగుల హాజరై ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారని ఏరియా ఆసుపత్రి సూపరెంట్ బి. శ్రీనివాస్ తెలిపారు. ఎన్ సి డి -104మంది, గైనిక్ -73, పెడియాస్టిక్ -36, ఈ ఎన్ టి -21, క్యాన్సర్ 24 మంది ఇతర వైద్య పరీక్షలు 20 మందికి టెస్టులు చేయడం జరిగిందని తెలిపారు. మెడికల్ క్యాంప్ నిర్వహణలో భాగంగా యువత 36 యూనిట్లు రక్తం ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకురాలు గార. రవణమ్మ, ఆర్ఎంవో శ్రీనివాసరావు, జేమ్స్ ఆసుపత్రి నుండి క్యాన్సర్ వైద్యాధికారిని డాక్టర్ మానస, రేణుక, అమృత, నిరోష వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రారంభమైన దసరా ఉత్సవాలు

విశాలాంధ్ర - మోతుగూడెం : మోతుగూడెం గ్రామంలో శ్రీ లక్ష్మీ గణపతి ఆలయ ప్రాంగణంలో శ్రీశ్రీశ్రీ కనక దుర్గా దేవి శరన్నవ రాత్రి ఉత్సవాలు సోమవారం ప్రారంభ మయ్యాయి. తెల్లవారు జాము నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొదటిరోజు అమ్మవారు శ్రీ బాలత్రిపుర సుందరీ దేవిగా దర్శనమిచ్చారు. ప్రతి సంవత్సరం ఈ ఉత్సవాలనను ఆలయ కమిటీ వారు అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. ఈ సంవత్సరం మరింత వైభవంగా నిర్వహించాలని నిర్ణయించారు. ఈ దుర్గాదేవి శరన్నవరాత్రుల్లో ప్రతిరోజు అన్న దాన కార్యక్రమం నిర్వహించ తలపెట్టారు. అందులో భాగంగామొదటిరోజు భక్తులకు అన్న సమారాధన కార్య క్రమం నిర్వహించారు.ఈ అన్నదాన కార్య క్రమంలో మోతుగూడెం మరియు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

పురవీధులలో దసరా పాటలు

విశాలాంధ్ర - మక్కువ : మన్యం జిల్లా మక్కువ మండలంలో పాత కాలం నాటి పాఠశాలలో ఉండే సంస్కృతులను మరల గుర్తుచేస్తూ మక్కువ పురవీధులలో దసరా పాటలు పాడుతూ చేసిన ప్రదర్శన పలువురిని ఆకట్టుకుంది. మండల కేంద్రం మక్కువలో ఉన్న తారకరామా ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం పిల్లలచే దసరా సంబరాలను జరిపించారు. సోమవారం బాణాలను చేతబట్టి పువ్వులు వెదజలుతూ పురవీధుల్లో తిరిగారు. తల్లిదండ్రులు పెద్దల ఆశీర్వాదం తీసుకున్నారు. సమయం దొరికితే చాలు చిన్నపిల్లల నుండినుండి పెద్దల వరకు సెల్ ఫోన్ కు అతుక్కుపోయే ఈరోజుల్లో ఇలాంటి పాత స్మృతులు గుర్తుండేలా పాఠశాల యాజమాన్యం చేపట్టిన కార్యక్రమం పలువురు ప్రశంసిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల క రస్పాండ్ ధనలక్ష్మి బోధన సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్ ఆదేశాలతో సంతలో వైద్య శిబిరం

విశాలాంధ్ర - సీతంపేట : మండల కేంద్రంలో సోమవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో సీతంపేట సంత వద్ద నిర్వహించిన వైద్య శిబిరాన్ని ఐటిడిఏ పీవో పవార్ స్వప్నిల్ జగన్నాథ్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సంతకు వచ్చే రోగులకు వైద్య పరీక్షలు చేసి వారికి అవసరమయ్యే మందులను ఇవ్వాలని వైద్య సిబ్బందికి సూచించారు. సీతంపేట ఐటిడిఏ పరిధిలో గల అన్ని సంతల వద్ద ఇటువంటి వైద్య శిబిరాలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా వైద్య శిబిరం వద్దకు వచ్చే రోగులకు చేస్తున్న వైద్య పరీక్షలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ డిప్యూటీ డిఎంహెచ్వో కె.విజయ పార్వతి, వైద్యాధికారులు భాను ప్రతాప్ ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర - మక్కువ : మన్యం జిల్లా మక్కువ మండలం శంబర గ్రామంలో వేంచేసి ఉన్న ప్రముఖ ఇలవేల్పు ఉత్తరాంధ్ర గిరిజన ఆరాధ్య దేవత కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి శ్రీ శ్రీ శ్రీ పోలమాంబ అమ్మవారి ఆలయం నందు శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఆశ్వీయుజ శుక్ల పాడ్యమి సోమవారం ఉదయం 9 గంటలకు అత్యంత వైభవంగా శాస్త్రోక్తంగా దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభించడ మైనది. ముందుగా శ్రీ పోలమాంబ అమ్మవారికి పంచామృతాలతో అభిషేకం, శుద్ధి చేసి ప్రత్యేక అలంకరణ విశేష పూజలు, సుప్రభాత సేవలు నిర్వహించడ మైనది.తదుపరి దసరా ఉత్సవములు ప్రారంభించిరి.ముందుగా గణపతిపూజ, పుణ్యాహవాచనం పరిషత్, పంచగవ్యం, కలశ స్థాపన దీపస్థాపన దీక్షాధారణ దీక్ష సంకల్పం, రుత్విక్ వరుణ, అగ్ని ప్రతిష్టాపన అనంతరం వివిధ హోమములును ప్రముఖ ఋత్విక్కులు బ్రహ్మశ్రీ శ్రీనివాస్ శర్మ విజయనగరం వారిచే నిర్వహించడమైనది. సాయంత్రం విశేష హోమములు జరిగినవి. ఈ కార్యక్రమంలో అనేకమంది భక్తులు పాల్గొనిరి. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ తీల్ల పోలినాయుడు, ఉపసర్పంచ్ అల్లు వెంకటరమణ, మాజీ చైర్మన్ లు నైదాన తిరుపతి, పూడి దాలినాయుడు, గంజి కాశినాయుడు ఆలయ ఆశాదీలు జన్ని పేకాపు భాస్కర రావు, జన్నీ పేకాపు రామారావు, చౌక్కాపు ఈశ్వరరావు పాల్గొనిరి. పూజా కార్యక్రమం అనంతరం భక్తులకు ఉచిత ప్రసాదములు ఆలయ కార్య నిర్వహణ అధికారి శ్రీ బి. శ్రీనివాస్ ఏర్పాటు చేసిరి. భక్తులకు ఏ విధమైన ఇబ్బందులు కలవకుండా ఆలయ కార్య నిర్వహణ అధికారి శ్రీ బి శ్రీనివాస్ రావు ప్రత్యేక ఏర్పాటులు చేశారు

జి.మాడుగుల : మండలం కొడపల్లి పంచాయతీ బంధ వీధి గ్రామంలో సోమవారం దసరా నవరాత్రులు వేడుకలను స్థానిక సర్పంచ్ మాతే చిలకమ్మా వైసిపి సీనియర్ నాయకులు మాతే వెంకటరమణ చేతుల మీదగా ఘనంగా ప్రారంభించారు, బంధ వీధి గ్రామానికి చెందిన భవానీ భక్తులు అమ్మవారి మాలధారణ చేసి కనకదుర్గమ్మ విగ్రహాన్ని భవాని నీ పీఠం వద్ద కొలువుదీచారు, వేదమంత్రాలతో ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందించారు అలాగే జి మాడుగుల మండల కేంద్రంలో కొలువుదీరిన, కనకదుర్గమ్మ తల్లి కాలిక అమ్మవారి రూపంలో ఉన్న విగ్రహాన్ని జి మాడుగుల భవాని భక్తులు సుర్మతి జంక్షన్లో ఏర్పాటు చేశారు, ప్రత్యేక పూజలు నిర్వహించి రానున్న నవరాత్రుల్లో రోజులు పలు సంస్కృత కార్యక్రమాలు ఏర్పాటు చేశామని కమిటీ పెద్దలు సభ్యులు తెలిపారు కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రాంబాబు జిమాడుగుల సిఐ శ్రీనివాస్ ఎస్ఐ షణ్ముఖరావు పలువురు నాయకులు గ్రామ పెద్దలు గ్రామస్తులు భవాని భక్తులు పాల్గొన్నారు.

శరభవరంలో స్వస్థ్ నారీ ప్రసక్తి పరవార్

విశాలాంధ్ర - దేవీపట్నం : మండల పరిధిలో ఉన్న శరభవరం సచివాలయంలో ఈరోజు కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన స్వస్థ్ నారి ప్రసక్తి పరివార్ అభియాన్ ద్వారా మహిళలకు ఉచిత ఆరోగ్య పరీక్షలు అవగాహన వైద్య సేవలు అందించనున్నారు. ఈ కార్యక్రమం నకు అధ్యక్షత వహించిన దేవీపట్నం మండల వైస్సార్సీపీ యూత్ కన్వీనర్ శరభవరం దేవారం ఎంపీటీసీ తుర్రం జగదీష్ దొర మాట్లాడుత ప్రపంచంలోనేటి ఆధునిక ప్రపంచంలో మహిళలు తమ కుటుంబాల కోసం వృత్తి జీవితాల కోసం నిరంతరం కష్టపడుతున్నారు.అయితే ఈ క్రమంలో తమ ఆరోగ్యం నిర్లక్ష్యం చేయడం వల్ల అనేక సమస్యలు తలెత్తుతున్నాయి. ఒక మహిళ ఆరోగ్యంగా ఉంటేనే ఆ కుటుంబం సమాజం ఆరోగ్యంగా ఉంటాయని కేంద్ర ప్రభుత్వం గుర్తించింది.ఈ లక్ష్యంతో మహిళ ఆరోగ్య భద్రత మెరుగైన వైద్య సేవలను అందించాలని ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం స్వస్థ్ నారి ప్రసక్తి పరివార్ అభియాన్ అనే వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ ప్రారంభం కానుక పథకం ద్వారా ప్రతి మహిళకు ఉచితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తారని ఎంపీటీసీ తుర్రం జగదీష్ దొర తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శరభవరం సర్పంచ్ వైస్ సర్పంచ్ ఇందుకూరుపేట ప్రభుత్వ డాక్టర్ ఆశా వర్కర్స్ 104 సిబ్బంది శరభవరం సచివాలయం సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

నాబార్డ్ ఆర్ట్స్ ద్వారా టార్పలిన్‌ల పంపిణీ

విశాలాంధ్ర - పాచిపెంట : నాబార్డ్ మరియు ఆర్ట్స్ సంస్థ ద్వారా పెద్దగడ్డ ఎఫ్పిఓ గ్రామమైన బట్నాయక వలస లో సోమవారం వ్యవసాయాధికారి కొల్లి తిరుపతిరావు ఆధ్వర్యంలో టార్పల్లిన్లను పంపిణీ చేశారు. 24ః30 అడుగుల టార్పాలిన్ 2600 రూపాయలు 18ః16 టార్పాలిన్ 1600 రూపాయలపై విక్రయించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి కే తిరుపతిరావు మాట్లాడుతూ పెద్దగడ్డ ఎఫ్ పి ఓ సంస్థలో లేని రైతులకు కూడా తార్పల్లిన్లను వ్యవసాయ శాఖ ద్వారా అందిస్తుందని బయట ధర కంటే తక్కువ రేటులో నాణ్యమైన టార్పాలిన్ లను అందిస్తుందని కావలసిన రైతులు వ్యవసాయ శాఖను సంప్రదిస్తే పెద్దగడ్డ ఎఫ్ పి ఓ కు తెలియజేసి టార్పాలిన్ లను అందిస్తుందని తెలిపారు .వీటితోపాటు స్ప్రేయర్లను కూడా తక్కువ ధరకు అందిస్తామని ఎఫ్పిఓ సాలూరు డివిజన్ కోఆర్డినేటర్ ప్రకాష్ తెలిపారు. డబుల్ బ్యాటరీ స్ప్రేయర్ ను 3600 రూపాయలకు మాత్రమే అందిస్తున్నామని కావలసిన రైతులు ఎఫ్ పి ఓ ను కానీ వ్యవసాయ శాఖ ద్వారా గాని తెలియపరచొచ్చు అని సూచించారు. ఎఫ్ పి ఓ లో 2000 రూపాయలు కట్టి సభ్యత్వం తీసుకుంటే సంస్థ లాభాలను కూడా డివిడెంట్ రూపంలో సభ్యులకు అందజేస్తామని అలాగే ప్రకృతి సేద్య ఉత్పత్తులకు నాణ్యమైన ధర అందేటట్లు చూస్తామని తెలిపారు.

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు

విశాలాంధ్ర - బెలగాం : పార్వతీపురం పట్టణం ఆడబడి వీధిలో ఉన్నటువంటి ఆర్యవైశ్య శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో దసరా సందర్భంగా శరన్నవరాత్రి ఉత్సవాలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఈ పూజలు సోమవారం నుండి అక్టోబర్ 1వ తేదీ బుధవారం వరకు జరుగుతాయని ఈ పూజలన్నీ బ్రహ్మశ్రీ ఆరవల్లి ఉమామహేశ్వర శర్మ చంటిబాబు ఆధ్వర్యంలో జరుగుతున్నాయని కలసస్థాపన, దీవీ పారాయణం బాలామంత్ర జపం, దేవి పంచాయతన మూల మంత్ర జపం, సర్వతో భద్ర మండల అర్చన, సూర్య నమస్కారములు, సహస్ర లింగార్చన, అభిషేకం, సర్వదేవతా మంత్ర హవనము, ప్రాతకాల, వృదోషకాల అర్చనలు నీరాజన మంత్రపుష్పం స్వస్తి వచనములు మొదలగు కార్యక్రమం జరుగనున్నాయని ఈ పూజలు ప్రతిరోజు ఉదయం 7 గంటలకు మొదలై రాత్రి 8 గంటల వరకు జరుగుతాయని ఆలయ ధర్మకర్త శ్రీ గంటా శ్రీనివాసరావు తెలిపారు. ప్రతిరోజు సాయంత్రం 5 గంటలకు నవదుర్గ సహిత శ్రీ వాసవి దేవి ప్రీత్యార్థం 108 మంది మహిళలచే లక్ష కుంకుమార్చన, నీరాజన, మంత్రపుష్ప, స్వస్తి వచనములు జరుగుతాయని ఈ శరన్నవరాత్రి దీక్షలో భాగంగా అక్టోబర్ 1వ తేదీ బుధవారం నవమి ఉదయం 11 గంటలకు చండీ హోమం జరిపించబడునని తెలిపారు ఆరోజు కలసోద్వాసన పూర్ణాహుతి జరుపబడునని కావున ఈ కార్యక్రమానికి భక్తులు ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు అందరూ వచ్చి అమ్మవారి ఆశీస్సులు పొందగోరుచున్నామని తెలిపారు.

25న సామాజిక ఆరోగ్య కేంద్రంలో మెగా వైద్య శిబిరం

విశాలాంధ్ర - కురుపాం : సెప్టెంబర్ 25 గురువారం కురుపాం సామాజిక ఆరోగ్య కేంద్రం లో స్వస్త్ నారీ స్వశక్తి అభియాన్ లో భాగంగా ఉచిత మెగా వైద్య శిభిరం నిర్వహిస్తున్నామని సూపరింటెండెంట్ డాక్టర్ కె.సందీప్ కుమార్ తెలిపారు. ఈ వైద్య శిభిరం లో చిన్నారులు ,మహిళలు ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం తో పాటుగా అన్ని రోగాలకు వైద్య పరీక్షలు, మందులు పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు.

బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో...బంగారు బతుకమ్మ ఉయ్యాలో

విశాలాంధ్ర. వి.ఆర్.పురం : అల్లూరి సీతారామరాజు జిల్లా మండల కేంద్రం విఆర్పురంలోని అబ్దుల్ కలాం పాఠశాల ఆవరణలో తెలుగు రాష్ట్రాల్లో జరుపుకునే బతుకమ్మ సంబరాలు లో భాగంగా పాఠశాల విద్యార్థులు బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ సాంప్రదాయ దుస్తులు ధరించి రంగు రంగుల పూలను పేర్చి అలంకరించిన బతుకమ్మల చుట్టూ చప్పట్లు, కోలాటం కొడుతూ ఒక లయతో అడుగులు వేస్తూ వలయంగా తిరుగుతూ బతుకమ్మ పాటలను పాడారు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ యం.డి.సాదత్ బతుకమ్మ సంబరాల విశిష్టత గురించి మాట్లాడుతూ సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచేది బతుకమ్మ పండుగనీ ,తెలుగింటి ఆడపడుచులు అంతా సంబరంగా జరుపుకునే వేడుకని బంధాలను, అనుబంధాలను గుర్తు చేస్తూ, ప్రకృతిని ఆరాధిస్తూ, తెలుగింటి సాంస్కృతిక వారసత్వాన్ని ప్రపంచానికి చాటి చెప్పే పండుగ బతుకమ్మ పండుగని ఇదో పూల పండుగని, ప్రకృతిని పూజించే పండుగని, తొమ్మిది రోజుల పాటు ఆడి పాడి గౌరీ దేవిని అత్యంత భక్తి శ్రద్ధలతో పూజించే పూల సంబరం బతుకమ్మ పండుగని ఎంగిలి పూల బతుకమ్మతో ప్రారంభమయ్యే ఈ వేడుకలు సద్దుల బతుకమ్మతో ముగుస్తాయని తొమ్మిదిరోజులపాటు సాగి సద్దుల బతుకమ్మ రోజు గౌరమ్మను సాగనంపడంతో ముగుస్తాయని ఈ తొమ్మిది రోజుల పాటు మహిళలు చేసే హడావిడి అంతా ఇంతా కాదని ప్రకృతిలో లభించే ప్రతి పువ్వు ఏరికోరి తెచ్చి, రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, నిత్యం గౌరీదేవిని తమ ఆటపాటలతో పూజిస్తారని అందరూ కలిసి సంతోషంగా పాటలు పాడుతూ, బతుకమ్మ ఆటలు ఆడతారని. ఒకరు పాడుతుంటే మిగతా వారంతా వారికి వంత పాడతారని. బతుకమ్మలను పేర్చి మహిళలు సంబరాలు జరుపుకుంటారని,తొమ్మిది రోజుల బతుకమ్మలు ఎంగిలిపూల బతుకమ్మ, అటుకుల బతుకమ్మ,ముద్దపప్పు బతుకమ్మ, నానబియ్యం బతుకమ్మ, అట్ల బతుకమ్మ,అలిగిన బతుకమ్మ, వేపకాయల బతుకమ్మ, వెన్నముద్దల బతుకమ్మ,సద్దుల బతుకమ్మలుగా కొలుస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రామలక్ష్మి, ఉపాధ్యాయులు రమ్య,లహరి, మీనా, అశ్విని, సుధా రాణి, దుర్గా భవాని మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

పీజీఆర్ఎస్ 201 వినతులు

విశాలాంధ్ర - పార్వతీపురం : సోమవారం కొత్త కలెక్టర్ డాక్టర్ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఫిర్యాదుదారులతో కిటకిట లాడింది. 201 ఫిర్యాదులు రావడం గమనార్హం. పీజీఆర్ఎస్‌కు వచ్చిన ప్రతి సమస్య పరిష్కారం కావాలని జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకరరెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన పీజీఆర్ఎస్ కార్యక్రమం జరగగా, ఆయనతో పాటు జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, సబ్ కలెక్టర్ ఆర్.వైశాలి, జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత, డిఆర్ డిఏ పిడి సుధారాణిలు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన ఫిర్యాదుదారుల నుండి వినత పత్రాలను స్వీకరించారు. ఎన్నడూ లేని విధముగా పెద్ద ఎత్తున ఫిర్యాదుదారులు విచ్చేసి క్యూలో ఉండి వినతి పత్రాలను అందజేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తమ సమస్యలు పరిష్కారం అవుతాయనే నమ్మకంతో ప్రజలు మన దగ్గరకు వస్తారని, ఆనమ్మకాన్ని ప్రతి అధికారి నిలబెట్టుకోవాలని హితవు పలికారు. ప్రతి అర్జీని క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కారం చేయడం వలన అర్జీలు పెండింగ్ ఉండబోవని చెప్పారు.

చిత్తడి నేలను పరిరక్షించే బాధ్యత మనందరిదీ : జిల్లా కలెక్టర్ ఎఎస్.దినేష్ కుమార్

విశాలాంధ్ర బ్యూరో - పాడేరు : చిత్తడి నేలను పరిరక్షించే బాధ్యత అందరిపైనా ఉందని జిల్లా కలెక్టర్ ఎఎస్.దినేష్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం వీడియో కాన్ఫరెన్స్ సమావేశం మందిరంలో జిల్లాలోని వివిధ శాఖలతో జిల్లా స్థాయి సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు వెట్ ల్యాండ్స్ రూల్స్ 2017 ప్రకారం చిత్తడి నేల గుర్తింపు, సరిహద్దులు, నోటిఫికేషన్ చెయ్యాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఎపిఎస్ఎసి ద్వారా రంపచోడవరం డివిజన్లో 71 వెట్ లాండ్స్ గుర్తించామని అన్నారు. వాటిలో త్రాగునీరు, ఎకో కల్చర్ , వ్యవసాయం, హార్టికల్చర్, ఫిషింగ్, రిక్రియేషన్, ఇరిగేషన్ వంటివి ఉన్నది, లేనిది సర్వే చేసి రెండు రోజుల్లోగా నివేదికలు సమర్పించాలని సంబంధిత అధికారులు కలెక్టర్ ఆదేశించారు. దీనికి సంబంధించి సబ్ డివిజన్ సిబ్బందితో సమావేశం నిర్వహించాలని సూచించారు. సర్వేకి కేటాయించిన సిబ్బందికి వెట్ లాండ్స్ పై అవగాహన కొరకు శిక్షణా తరగతులు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. వెట్ ల్యాండ్ సర్వే ప్రక్రియ పకడ్బందీగా చేయాలని అధికారులకు సూచించారు. నోటిఫికేషన్ ఇచ్చిన వెట్ ల్యాండ్స్‌లో ఏమి చేయాలి ఏమి చేయకూడదో అధికారులకు కలెక్టర్ వివరించారు.

వనమహోత్సవానికి 46 లక్షల మొక్కలు నాటడమే లక్ష్యం

జిల్లాలో వచ్చే ఏడాది వన మహోత్సవానికి 46 లక్షల మొక్కలను నాటడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ అధికారులకు తెలిపారు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది లక్ష్యం రెట్టింపు అయిందని పేర్కొన్నారు. సోమవారం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు ఫారెస్ట్, విద్య, ఇంజనీరింగ్, డ్వామా, గ్రామ వార్డు సచివాలయం శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల డిమాండ్, అవసరం, ఆర్థిక అభివృద్ధికి సంబంధించిన మొక్కలను నివేదికలో పొందుపరిచాలని సూచించారు. ఐటీడీఏ మరియు మండలాల వారీగా మొక్కలు నాటడంకు సంబంధించిన డేటాను సిద్ధం చేయాలన్నారు. గతంలో నాటిన మొక్కల వలన రైతులకు ఉపయోగకరంగా ఉన్నది, లేనిది పరిశీలించాలని ఐటీడీఏ పిఓ లను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వర్చువల్ విధానంలో పాడేరు, రంపచోడవరం, చింతూరు ఐటిడిఏ పిఓ లు తిరుమణి శ్రీ పూజ, బి.స్మరణ రాజ్, శుభం నోక్వల్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

హైడ్రో పవర్ ప్రాజెక్ట్ బాధిత గ్రామాలను సందర్శించిన వైసిపి నాయకులు

విశాలాంధ్ర - డుంబ్రిగుడ : హైడ్రో పవర్ ప్రాజెక్ట్ బాధిత గ్రామాలలో సోమవారం వైసిపి నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా వైసీపీ మండల అధ్యక్షులు పాంగి పరసురం, వైసిపి మండల నాయకులు మాట్లాడుతూ కంకడ కత్తర గడ్డపై హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణ ఆలోచన ప్రభుత్వం తక్షణమే విరమించుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఆంధ్ర ఒడిస్సా సరిహద్దు ప్రాంతంలో గడ్డపై విద్యుత్ ప్రాజెక్ట్ నిర్మాణానికి సర్వేలు చేసి ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం నవయుగ, ఆదాని కార్పొరేట్ కంపెనీలకు జిల్లాలోని 30 కేంద్రాల్లో హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణానికి ఒప్పందం చేసుకొని జీవో నెంబర్ 51 జారీ చేసింది అన్నారు. కంకర కత్తర గడ్డ వద్ద హైడ్రోపవర్ ప్రాజెక్టు డ్యాం నిర్మాణం చేపడితే కంద్రుం పంచాయితీలోని ఓం బి, దొరగుడా, సిందేరిగుడ, సరాయి, జోడిగూడ, జాకర వలస, కొర్రగూడ, దోరగూడ, పెంగిగూడ, కురిడి పంచాయతీలోని గదబా గలుంగు, బల్యాగూడ, పుట్ట బంధ, నిమ్మగూడ, పెద్ద చంప పుట్టు, బంధకోలని, పితమరిగూడ, గోరాపూర్, ఒడిస్సా లో ఉన్న కొన్ని గ్రామాలకు కూడా భారీ నష్టం జరుగుతుందన్నారు. అంతేకాకుండా సుమారు 1156 కుటుంబాలు, 5000 మంది జనాభా, 3000 ఎకరాల జిరాయితి భూములతో పాటు వేల ఎకరాల్లో అటవీ భూములు, కాఫీ, మిరియాల తోటలు, ఔషధ మొక్కలు, వన్యప్రాణులు జల సమాధి అవుతాయన్నారు, ఇన్ని నష్టాలను ప్రభుత్వం గుర్తించుకొని నిర్మాణ నిర్ణయాన్ని తక్షణం విరమించుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆనందరావు, ఎంపీటీసీ రామారావు, సూపర్ ఎంపీటీసీ తున్నాద్, మండల కార్యదర్శి శంకర్రావు, పోతంగి పంచాయితీ వైసీపీ పార్టీ అధ్యక్షులు విజయదశమి, గ్రామస్తులు పాల్గొన్నారు.

మాడగడ సన్రైజ్ వ్యూ పాయింట్ అటవీ శాఖకు చెందిన రిజర్వ్ ఏరియా

విశాలాంధ్ర - అరకులోయ : అరకులోయ పర్యాటక ప్రాంతంలో ప్రసిద్ధ సందర్శిత ప్రాంతంగా ఉన్న మాడగడ సన్రైజ్ వ్యూ పాయింట్ ఏరియా పూర్తిగా అటవీశాఖకు చెందుతుందని అరకులోయ అటవీశాఖ రేంజ్ అధికారి బొర్రా కోటేశ్వరరావు సోమవారం పత్రికలకు విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలియజేశారు. మాడగడ వ్యూ పాయింట్ రిజర్వు అటవీ ప్రాంతంగా ఏపీ ఫారెస్ట్ చట్టం 1967 జీవో ఎంఎస్ 748 ప్రకారం ప్రకారం గెజిట్లో ధృవీకరించబడిందన్నారు. తదుపరి అటవీ శాఖ అభివృద్ధిలో భాగంగా ప్రస్తుత వ్యూ పాయింట్ ఏరియాతోపాటు కొంత ఏరియా వకనగుడ విఎస్ఎస్ అభివృద్ధికై కేటాయించిన స్థలమని ఆయన ప్రకటనలో తెలియజేశారు. 1993 సంవత్సరం నుండే వకనగుడ వనసంరక్షణ సమితి ఏర్పాటై ఆ ప్రాంతంలో జేఎఫ్ఎమ్ అలాగే సిఎఫ్ఎం ద్వారా అక్కడ అటవీ పునరుద్ధరణ జరిగిన పరిస్థితి ఉందని ఆయన పేర్కొన్నారు. వాస్తవానికి సదరు వ్యూ పాయింట్ ప్రాంతం అంతా అటవీ శాఖకు చెందిన వకనగుడ విఎస్-ఎస్ పరిధిలోనిదేనని ప్రకటనలో ఆయన తెలిపారు. అయినప్పటికీ పర్యాటక ప్రాంత అభివృద్ధికి మాడగడ పంచాయతీ సహకారం కూడా అవసరం కావడంతో మాడగడ ప్రజలు కూడా అభివృద్ధికి పాటుపడి ఉన్నందున వారికి కూడా జీవనోపాధి కల్పించాలని వకనగుడ, మాడగడ ఇరు గ్రామాల గిరిజనులకు జీవనోపాధి కల్పించాలన్న సంకల్పంతోనే సమాన ప్రాతిపదికన అభివృద్ధిలో ఇరు గ్రామాలను భాగస్వామ్యం చేయాలనీ ఆలోచించమన్నారు. గత కొన్ని సంవత్సరాల క్రితమే సిబిఈటి ప్రతిపాదనలు ఉన్నప్పటికీ అధికారిక ఆమోదం ద్వారా ప్రస్తుతం నిధులు మంజూరు కావడంతో అక్కడ అవసరాలను దృష్టిలో పెట్టుకొని అభివృద్ధి చేయాలనే ఆలోచనతో ప్రస్తుతం అక్కడ ఎకో టూరిజంగా అటవీశాఖ పనులకు శ్రీకారం చుట్టాలని నిర్ణయించిందన్నారు. గ్రామస్తులు సహకారం అందించి అభివృద్ధికి తోడ్పడి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించాలని ప్రకటనలో కోరారు.

అగ్ని ప్రమాదంతో ఒక ఇల్లు పూర్తిగా దగ్ధం

విశాలాంధ్ర - సీతానగరం : మండల కేంద్రంలో సీతానగరం...అజ్జాడ ప్రధాన రహదారిలో సోమవారం ఉదయం సంభవించిన అగ్నిప్రమాదంలో ఒక ఇల్లు పూర్తిగా దగ్ధంకాగా, మరోఇల్లు పాక్షికంగా కాలిపోయింది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వలన ఈఅగ్నిప్రమాదం సంభవించినట్లు తెలుస్తుంది. చిన్న కిరాణా బడ్డీ నిర్వహిస్తున్న యాదాది శ్రీదేవి ఇంట్లో ఒక్కసారి పెద్దమంటలు రావడంతోపాటు ఇంట్లో రెండు గ్యాస్ దిమ్మలుపేలి మంటలు ఒక్కసారిగా పెద్ద ఎత్తున విస్తృతంగా వ్యాపించాయి.ఇంట్లో గ్యాస్ దిమ్మలు ఉన్నాయన్న భయంతో ఎవరు సాహసం చేసి వెళ్లలేకపోయారు. కొంతమంది సాహసం చేసి ఇంట్లోఉన్న ఆమెతల్లిను వెనుక నుండి బయటకు తీసుకుని వచ్చి కాపాడగలిగారు. ప్రమాదవశాత్తు జరిగిన ఈ ప్రమాదంలో శ్రీదేవి కుటుంబంకు సంబంధించి సుమారు రెండు లక్షల వరకు ఆస్తినష్టం సంభవించింది. శ్రీదేవి ఇంటి ప్రక్కనే ఉన్న ఆమె బంధువుల ఇల్లు యాదాది ప్రసాదరావు ఇల్లు కూడా పాక్షికంగా కాలింది. వారింట్లో సామాన్లు కూడా కొన్ని కాలిపోయాయి. స్థానికులు వెంటనే బొబ్బిలి అగ్నిమాపక కేంద్రానికి ఫోన్ చేయగా వారు వచ్చి మంటలను అదుపుచేశారు. శ్రీదేవి ఇల్లు పూర్తిగా కాలిపోయిందని, ఆస్తి నష్టం రెండు లక్షల పైగా ఉంటుందని, రెండు గ్యాస్ సిలిండర్లు కాలిపోయినట్లు , ఇంట్లో పత్రాలు సర్వస్వం కోల్పోయినట్లు రెవిన్యూ అధికారులు తెలిపారు.సంఘటన స్థలాన్ని తహసిల్దార్ ప్రసన్నకుమార్ , రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఎన్ శ్రీనివాసరావు, వీఆర్వో పి.కుమార్ పరిశీలించారు. నివేదికను సబ్ కలెక్టర్ కు పంపిస్తామని తెలిపారు.సర్వం కోల్పోయిన శ్రీదేవి కుటుంబాన్ని ఓదార్చడం ఎవరితరం కాలేదు.రెండు కుటుంబాలకు ఎల్ వి ఆర్ సేవా సంస్థ అధినేత, పెదబోగిలి వైస్ సర్పంచ్ కె అరవింద్ కుమార్ 3వేల రూపాయలఆర్థిక సహాయం అందిస్తూ భోజన సౌకర్యాన్ని కల్పించారు. రెండు కుటుంబాలకు జీవనాధారం లేదని, చిన్న పాటి చిల్లర వ్యాపారం చేసుకుంటూ జీవనం కదుపుతున్న సమయంలో అగ్నిప్రమాదంతో వారికుటుంబాలు తీవ్రవేదనతో ఉన్నందున దాతలు ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు. సర్పంచ్ గరికయ్య, పలువురు నాయకులు కుటుంబాన్ని సందర్శించి ఓదార్చారు.

సీలేరు గుంటవాడ రిజర్వాయర్ వద్ద యువకుడు హత్య

విశాలాంధ్ర - సీలేరు : జీకేవీధి మండలం సీలేరులో ఆదివారం రాత్రి జరిగిన హత్య కలకలం సృష్టించింది. పాత కక్షలు నేపథ్యంలోనే ఈ హత్య జరిగినట్లు కుటుంబీకులు భావిస్తున్నారు. సీలేరుకు చెందిన వంతల భగత్ రాంకు చెందిన ద్విచక్ర వాహనం నాలుగు నెలల కిందట పోయింది. అయితే ఈ ద్విచక్ర వాహనాన్ని సీలేరుకి సమీపంలో ఉన్న చింతపల్లి క్యాంపుకు చెందిన కులదీప్ బబులా దొంగతనం చేశాడని అనుమానంతో గత కొన్ని రోజులుగా నా ద్విచక్ర వాహనం ఇవ్వాలంటూ బబులా మీద భగత్ రాం ఒత్తిడి తీసుకొస్తున్నాడు. ఈ నేపథ్యంలో ఆదివారం రాత్రి బబులా మృతుడు భగత్ రామ్‌కి ఫోన్ చేసి నీ ద్విచక్ర వాహనాన్ని ఏర్పాటు చేస్తానని పిలిచి రెగ్యులేటర్ డ్యామ్ వద్ద భగత్ రామ్‌ను బండి మీద ఎక్కించుకొని సీలేరు జలాశయం చివరి భాగానికి తీసుకువెళ్లి బీరు బాటిల్ తో పొడిచి చంపాడు. అయితే అప్పటికే మఅతుడు సందేహంతో తన సెల్ ఫోన్ ని ఆన్ చేసి ఉంచడంతో సెల్ ఫోన్ నుంచి కేకలు విన్న మఅతిని బంధువులు పరుగున జలాశయం చివరకు వెళ్లేసరికి అప్పటికే భగత్ రాం విగతి జీవిగా పడిఉండడం చూసారు.వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు.పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని రక్తపు మాడుగులో పొడిన్న భగత్ రామ్ ను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లారు.అప్పటికే మార్గమధ్యలో మృతి చెందినట్లు వైద్యాధికారులు తెలిపారు.జరిగిన సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.దీనిపై సమాచారం అందుకున్న జీకే వీధి సిఐ వరప్రసాద్ సీలేరు చేరుకొని సంఘటన స్థలాన్ని పరిశీలించారు.క్లూస్ టీమ్ ద్వారా క్షుణ్ణంగా పరీక్షస్తున్నారు.ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు త్వరలోనే వెల్లడిస్తామని పరారిలో ఉన్న నిందితుడిని గలీస్తున్నామని ఎస్సై రవీంద్ర తెలిపారు.

చావడికోట సచివాలయ భవన నిర్మాణం పునఃప్రారంభం కోసం వినతి

విశాలాంధ్ర - మారేడుమిల్లి : మండలంలోని చావడికోట పంచాయతీ సచివాలయ భవన నిర్మాణ పనులు కొత్త కాంట్రాక్టర్ ద్వారా పునఃప్రారంభించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిని చావడికోట సర్పంచ్ సాదల ప్రేమ కుమార్ రెడ్డి అభ్యర్థించారు. గత ప్రభుత్వ కాలంలో ఆకుమామిడి కోట గ్రామంలో సచివాలయ భవనం నిర్మాణం ప్రారంభమై సుమారు ఎనిమిది లక్షల రూపాయల ఖర్చు చేసి బిల్లులు మార్చిన కూడా సగం కట్టడం లో నిలిచిపోయిందని,మరల కాంట్రాక్టర్ పదేపదే పనిని కొనసాగిస్తానని చెప్పి నిర్లక్ష్యం వహించాడని తెలిపారు. దీనిపై విచారణ చేపట్టి చర్యలు తీసుకుని కొత్త కాంట్రాక్టర్ ద్వారా పనులు పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ఫిర్యాదుపై ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సానుకూలంగా స్పందించి త్వరలో భవన నిర్మాణం పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చావడికోట సర్పంచ్ సాదల ప్రేమ కుమార్ రెడ్డి, ట్రైబల్ అండ్ రూరల్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ సంస్థ అధ్యక్షులు డా. పల్లాల రాజకుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శ్రీ కోటదుర్గమ్మ నిజరూపం ఎంతో అపురూపం... ప్రారంభమైన శరన్నవరాత్రి ఉత్సవాలు

విశాలాంధ్ర - పాలకొండ : భక్తుల కొంగుబంగారమైన పాలకొండ శ్రీ కోటదుర్గమ్మ దసరా నవరాత్రి ఉత్సవాలు సోమవారం వైభవోపేతంగా ప్రారంభం అయ్యాయి ఏడాదిలో ఒక్కరోజు మాత్రమే లభించే దుర్గమ్మ నిజరూప దర్శనం చూసేందుకు భక్తజనం తండోప తండోలుగా పాలకొండకు విచ్చేశారు దీనితో పట్టణం అమ్మ భక్తులతో కిటకిటలాడింది 8 హస్తాలతో పులి వాహనంపై అమ్మవారి నిజరూపం ఎంతో అపురూపమైనది,భక్తులు ఈ రూపం చూసి ఆనంద పరవసులయ్యారు నాలుగు క్యూలైన్లు భక్తులతో కిటకిటలాడింది అమ్మవారి నిజరూప దర్శనం కోసం ఎండనక వాననక లెక్క చేయక భక్తులు ప్రశాంతంగా బారులు తీరి కనిపించారు అమ్మవారి తొలి పూజలలో స్థానిక శాసన సభ్యుడు నిమ్మక జయకృష్ణ దంపతులు పాల్గొన్నారు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు, వీరికి ప్రధాన అర్చకులు దార్లపూడి లక్ష్మీ ప్రసాద్ శర్మ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు,ఆలయ సంప్రదాయ ప్రకారం బేరి వంశస్థులు ముహూర్తపురాటను వేశారు అనంతరము అమ్మవారి నిజరూప దర్శనం భక్తులకు అనుమతించారు సాయంత్రం వరకు ఈ కార్యక్రమం కొనసాగింది,తొలిరోజు కోటదుర్గమ్మ భక్తులకు ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ కుటుంబ సభ్యులు ఉచిత అన్న ప్రసాద నారాయణ సేవ కార్యక్రమం ఏర్పాటు చేశారు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు వల్లా కొండలరావు గంట సంతోష్ తదితరులు ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షించారు డిఎస్పి ఎం రాంబాబు ఆధ్వర్యంలో పోలీసులు పటిష్టమైన బందోబస్తు నిర్వహించారు నిజరూప దర్శనాన్ని న్యాయమూర్తి నాగమణి మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం దంపతులు,కుమారుడు చిరంజీవి నాగు కుటుంబ సభ్యులు అమ్మవారిని దర్శించుకున్నారు,మాజీశాసన సభ్యురాలు విశ్వాసరాయి కళావతి వైకాపా నాయకులు పాలవలస మణికంఠ పాలవలస ధవలేశ్వరావు పట్టణ పార్టీ అధ్యక్షుడు వెలమల మన్మధరావు తూర్పు కాపు కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్లు గండి రామినాయుడు గర్భాన సత్తిబాబు డొంపాక సాయికుమార్ కూటమి నాయకులు నిమ్మక పాండురంగ కర్నేనా అప్పలనాయుడు పొదిలాపు కృష్ణమూర్తి నాయుడు ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు భాసూరుకృష్ణమూర్తి జనసేన జానీతోపాటు కూటమి నాయకులు మున్సిపల్ కౌన్సిలర్స్ పలువురు గ్రామ పెద్దలు అమ్మవారిని దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయ కార్య నిర్వహణ అధికారి వివి సూర్యనారాయణ దగ్గరుండి ఏర్పాట్లను పర్యవేక్షించారు సిఐ ఏ ప్రసాద్ రావు ఎస్సై ప్రయోగమూర్తి పోలీస్ సిబ్బందితో ఉత్సవ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్

విశాలాంధ్ర - గరుగుబిల్లి : మహిళల ఆరోగ్య పరిరక్షణకు కోసం స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాలు ఎంతో దోహదపడుతుందని జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కెవిఎస్ పద్మావతి అన్నారు. ఈ నెల 17వ తేదీ నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు పీహెచ్సి పరిధి సచివాలయాల్లో ఈ కార్యక్రమాలను నిర్వహిస్తామని అన్నారు. సోమవారం గరుగుబిల్లి మండలం ఉల్లిభద్ర గ్రామంలో పిహెచ్సీ వైద్యాధికారి డా. ఎన్ఎంకె తిరుమల ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇందులో ప్రధానంగా మహిళలకు ఆరోగ్యంపై అవగాహన పెంచడం పోషకాహార ఆవశ్యకత గురించి వివరించడం కుటుంబాల్ని స్వశక్తిగా బలోపేతం చేయటం కోసం తల్లి బిడ్డల ఆరోగ్యం ప్రధాన లక్ష్యం క్యాన్సర్ గర్భాశయం క్యాన్సర్లను గుర్తించి తగు పరీక్షలు నిర్వహిస్తామని మహిళలకు వివిధ రకాల, స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తామని అవసరమైన వారికి తగిన వైద్య సేవలను అందించుతామని, కిశోర బాలికల్లో రక్తహీనత గుర్తించే పరీక్షలు, గర్భిణీలకు వైద్య పరీక్షలు, రక్తహీనత తక్కువగా ఉన్నవారికి పోషకాహార ఆవశ్యకత,ఆరోగ్య జాగ్రత్తలపై కౌన్సిలింగ్ ఇచ్చి తగు సూచనలు చేశారు ఈ శిబిరంలో దీర్ఘవ్యాధులతో బాధపడుతున్న వారికి తగు వైద్య పరీక్షలు చేసి వారికి కావలసిన మందులు ఇవ్వడం జరిగిందని వారన్నారు అదే విధంగా నిర్ధారణ పరీక్షలు, నిక్షయ్ మిత్రల నమోదు, సికిల్ అనీమియా పరీక్షలు నిర్వహిస్తామని పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ప్రజలు ఈ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని ఆమె కోరారు. ఈకార్యక్రమంలో సూపర్వైజర్లు జగదీశ్వరి, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

నూతన ఎంపీడీవోకి సత్కారం

విశాలాంధ్ర - ముంచింగిపుట్ : అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండల నూతన ఎంపీడీవోగా ఇటివల బాధ్యతలు స్వీకరించిన కె. ధర్మారావుకి మండల అధ్యక్షురాలు అరిసెల సీతమ్మ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని పంచాయతీల సెగ్మెంట్ లకు చెందిన ఎంపీటీసీలు సోమవారం ఎంపిడివో కార్యాలయంలో పుష్పగుచ్ఛం అందజేసి దుసాల వలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండలంలో గల సమస్యలపై సుదీర్ఘంగా ఆయనతో చర్చించారు. మండల అభివృద్ధితో పాటు ప్రజల సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయాలని కృషి చేయాలని ఎంపిడివోను వారు కోరారు. అనంతరం ఎంపీడీవో ధర్మారావు మాట్లాడుతూ మండల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని, సర్పంచులు ఎంపీటీసీలు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ 1 పి.సత్యనారాయణ వైస్ ఎంపీపీ2 ఎస్ భాగ్యవతి ఎంపీటీసీలు పి. మల్లికార్జున్ టి.గణపతి ఎం. సుబ్బలక్ష్మి సర్పంచ్ ఎస్ నర్సింగరావులతో పాటు వైఎస్ఆర్సిపి నేతలు జయదేవ్ జగన్నాథం దేవా అప్పారావు సాధురాం దామోదరం తదితరులు పాల్గొన్నారు.

శ్రీ కోటదుర్గమ్మ చిత్రపటాలు పంపిణీ

విశాలాంధ్ర - పాలకొండ : పాల కొండ వాసుల ఇల వేల్పు శ్రీ కోటదుర్గమ్మ తల్లి వారి చిత్ర పటాలను పాలకొండ పట్టణానికి చెందిన బంగారు వ్యాపారి గొన్నాబత్తుల కృష్ణారావు సోమవారం భక్తులకు ఉచితంగా పంపిణీ చేశారు. ముందుగా అమ్మవారి చిత్రపటాలను కౌన్సిలర్స్ 12వ వార్డు కౌన్సిలర్ కోడెమ్ విజయకుమార్ (బాబి)13వ వార్డు కౌన్సిలర్ భాసూరు కాంతారావు లాంఛనంగా ఆవిష్కరించారు అనంతరము వీటిని పోస్ట్ ఆఫీస్ రోడ్ లో వచ్చినటువంటి భక్త మహాశయులకు ఒక్కొక్కటిగా పంచిపెట్టారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాలవలస రమేష్ కుమార్ సీనియర్ జర్నలిస్టు వెలమల రమణ (సూర్య రమణ) పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు చెరువులో జారిపడి ఇద్దరు విద్యార్థులు మృతి

విశాలాంధ్ర - సీతంపేట : మండలం కుడ్డ పల్లి పంచాయతీ , అచ్చబ గ్రామంకు చెందిన ఇద్దరు గిరిజన విద్యార్థులు ముత్యాలు ఆశ్రమ పాఠ శాలలో చదువుకుంటున్నారు. ఇద్దరు విద్యార్థినులు కొండ గౌరి మౌనిక14 తండ్రి వల్లభరావు, పాలక అంజలి14 తండ్రి రాజు, దసరా సెలవులు ఇవ్వటంతో తల్లిదండ్రులతో సొంత గ్రామానికి ఎంతో సంతోషంగావెళ్లారు. ఆదివారం కుటుంబ సభ్యులతో తోటి స్నేహితులతో ఎంతో సంతోషంగా గడిపి, సోమవారం స్నానం నిమిత్తం గ్రామం దగ్గర్లో ఉన్న చెరువు వద్దకు వెళ్లి స్నానం కోసం చెరువులో దిగి ప్రమాదవశాత్తు కాలుజారి చెరువులో పడి మృతి చెందడం జరిగిందని తెలిపారు. ఈ సంఘటన విని తల్లిదండ్రులు ఎంతో ఆవేదనకు గురి అయ్యారు. తమ పిల్లలు పాఠశాలలో ఉన్న ప్రాణాలు దక్కేవని ఈ విధంగా మృతి చెందడం ఎంతో బాధాకరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని తెలిపారు. కుడ్డపల్లి విఆర్ఓ ఆరిక నిర్మల ఈ సంఘటనపై స్టేట్మెంట్ నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సంఘటనపై స్పందించిన గిరిజన సంక్షేమ డిప్యూటీ డైరెక్టర్ అన్నదొరై సంబంధిత పాఠశాల హెచ్ఎం, వార్డెన్, సిబ్బందిని విద్యార్థుల గ్రామానికి పంపించి తల్లిదండ్రులకు ధైర్యం అందించి, పునరల్ చార్జెస్ ఇప్పించడం జరిగిందని తెలిపారు.

గురజాడ రచనలు నేటికీ ప్రతిబింబిస్తున్నాయి

గురజాడ జయంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర - పార్వతీపురం : తెలుగు సాహిత్యానికి ఉన్న శక్తిని ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి గురజాడ వెంకట అప్పారావుఅని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి కొనియాడారు. తన రచనలతో సమాజాన్ని మేల్కొలిపిన మహాకవి గురజాడని అన్నారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో సంఘ సంస్కర్త గురజాడ జయంతి వేడుకలు జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలుగు సాహిత్యానికి ఉన్న శక్తిని గురజాడ ప్రపంచానికి చాటి చెప్పారని అన్నారు. సరళమైన తెలుగు భాషను వాడుక భాషగా తీసుకొచ్చిన వారిలో గిడుగు వెంకట రామ్మూర్తి తరువాత గురజాడ ముందున్నారని గుర్తుచేసారు. 125 ఏళ్ల క్రితం చేసిన కన్యాశుల్కం, పుత్తడి బొమ్మ పూర్ణమ్మ వంటి పాత్రలతో రూపొందించిన కథలు నాటి నుండి నేటి వరకు సమాజ స్థితిగతులను ప్రతిబింబిస్తున్నాయని తెలిపారు. దేశమంటే మట్టి కాదోయ్... దేశమంటే మనుషులోయ్ అని చాటి చెప్పిన గురజాడ స్ఫూర్తి ఎప్పటికీ సజీవంగా ఉంటుందని పేర్కొన్నారు. అటువంటి మహనీయుని కవితలు, రచనలు ఈతరం విద్యార్థులకు స్ఫూర్తిదాయకమన్నారు. విద్యార్థుల తీరిక సమయాల్లో అటువంటి వాటిని సోషల్ మీడియా ద్వారా తెలుసుకోవడం, వినడం వంటివి చేయాలని సూచించారు. అంతకుముందు రచయిత, సంఘ సంస్కర్త, సాహితీకారుడు, హేతువాది, అభ్యుదయ కవి, తెలుగుభాష మహాకవి, సమాజ జాగృతికి వెలుగు జాడ గురజాడ అప్పారావు అని జేసీ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, డీఆర్ఓ కె. హేమలతలు కొనియాడారు. రచయితలు గంటేడ గౌరినాయుడు,చింతా అప్పలనాయుడు, సిరికి స్వామినాయుడు, తుంగలి శివాజి, పి.చక్రధర్ తదితరులు గురజాడ గొప్పతనాన్ని కీర్తించారు. ఈకార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి కె.హేమలత, ప్రత్యేక ఉప కలెక్టర్ ఎస్.దిలీప్ చక్రవర్తి, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ ఎం.సుధా రాణి, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.రామచంద్రరావు, జిల్లా వ్యవసాయ అధికారి కె.రాబర్ట్ పాల్,ఇతర అధికారులు పాల్గొన్నారు.

రైతులకు యూరియా పంపిణీ

విశాలాంధ్ర - జీకే వీధి : రాష్ట్ర ప్రభుత్వం గిరిజన రైతులకు సప్లై చేస్తున్న యూరియాను రైతులు తమ పంట పొలాలకు ఉపయోగించి సద్వినియోగం చేసుకోవాలని గూడెం కొత్త వీధి మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు దావనపల్లి సర్పంచ్ కుందిరి రామకృష్ణ అన్నారు మండలంలోని దావనపల్లి గ్రామపంచాయతీలో గిరిజన రైతులకు వ్యవసాయ శాఖ ద్వారా యూరియా పంపిణీ కార్యక్రమాన్ని సర్పంచ్ రామకృష్ణ ఆధ్వర్యంలో వ్యవసాయ అధికారులు నిర్వహించారు ఈ సందర్భంగా సర్పంచ్ రామకృష్ణ మాట్లాడుతూ రైతులకు తమ వరి పంట పొలాలకు సకాలంలో యూరియా అందించడం వలన రైతులు ఆర్థిక అభివృద్ధి చెందుతారని రాష్ట్రంలో యూరియా కొరత వలన ఇప్పటివరకు సకాలంలో యూరియా దొరక్క రైతులు అనేక ఇబ్బందులకు గురి అయ్యారని దీనిని గ్రహించిన రాష్ట్ర ప్రభుత్వం గిరిజన ప్రాంతాలకు యూరియాను పంపిణీ చేస్తున్నారని ఆయన అన్నారు ఇంకా మండలంలోని అనేక గ్రామపంచాయతీలకు యూరియా సరఫరా చేయాల్సి ఉందని ఆయా గ్రామ పంచాయతీలకు కూడా సకాలంలో యూరియా సరఫరా చేయాలని వ్యవసాయ అధికారులను మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు రామకృష్ణ కోరారు. ఈ యూరియా సరఫరా కార్యక్రమంలో దావణా పల్లి గ్రామపంచాయతీ కి చెందిన వివిధ గ్రామాల గిరిజనులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

పశువ్యాధులపై యజమానులు అవగాహన కలిగి ఉండాలి

విశాలాంధ్ర - చింతపల్లి : పశువులకు సంక్రమించే వ్యాధులపై యజమానులు అవగాహన కలిగి ఉండాలని, సీజనల్‌గా పశువులకు సంక్రమించే వ్యాధులను అదుపు చేసేందుకు ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నట్లు చింతపల్లి సహాయ సంచాలకులు డాక్టర్ పి. చంద్రశేఖర్ అన్నారు. మండలం లోని అంతర్ల గ్రామంలో జూనియర్ వెటర్నరీ అధికారి డాక్టర్ ఎం నాగరాజు ఆధ్వర్యంలో సోమవారం పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మండల కేంద్రానికి కూతవేటు దూరంలోని అంతర్ల (చింతపల్లి సచివాలయం - 3) గ్రామంలో పశువులు, మేకలు, కుక్కలు, గొర్రెలు, నాటు కోళ్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలానుగుణముగా సంక్రమించే పశు వ్యాధులపై సంబంధిత యజమానులు దృష్టి సారించాలన్నారు. పశువులలో సోకే వివిధ రకాల వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. పశువులలో ఎటువంటి వ్యాధులు సంక్రమించినా వెంటనే వైద్యాధికారుల దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. పశువులలో సంక్రమించే వ్యాధులను నివారించేందుకు గాను ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా గ్రామంలో ఏర్పాటు చేసిన పశువైద్య శిబిరం ద్వారా మందులు అంద జేశారు.అదే క్రమంలో అనారోగ్యంతో ఉన్న పశువులకు టీకాలు వేసే కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. అదే విధంగా గృహాలలో పెంచుకునే పెంపుడు జంతువులకు (కుక్కలకు రేబిస్) ఎటువంటి వ్యాధులు సోకకుండా ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా ప్రతి ఆరు నెలలకు ఒకసారి పెంపుడు జంతువులకు (కుక్కలకు) వ్యాక్సిన్ (టీకా) వేయించాలని ఆయన గ్రామస్తులకు సూచించారు. ఈ టీకాలు వేయడం వలన ప్రమాదకరమైన రేబిస్ వ్యాధి రాకుండా నివారించవచ్చునన్నారు. ఈ కార్య క్రమం లో పశు వైద్య సిబ్బంది ఓ ఎస్ లక్ష్మీ, కోరాబు గాంధీ పడాల్, అధిక సంఖ్యలో పశుపోషకులు పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు జంగిల్ కటింగ్

విశాలాంధ్ర - చింతపల్లి : రహదారికి ఇరువైపులా పెరిగిన మొక్కలను (జంగిల్ కటింగ్) తొలగించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చునని పెదబరడ సర్పంచ్ సమిడి గోపాల్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ పెదబరడ పంచాయతీ రాజుపాకల ప్రధాన రహదారి నుంచి సిరిపురం గ్రామం వరకు గల రహదారికి ఇరువైపులా వర్షాల కారణంగా పెరిగిన మొక్కలను తొలగించేందుకు జంగిల్ కటింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. జంగిల్ కటింగ్ వలన ఎదురుగా వచ్చే వాహనాలను గుర్తించడం సులభతరం అవుతుందన్నారు. ప్రతి పని ప్రభుత్వాలు, అధికారులే చేయాలనే ఆలోచన నుంచి తన ఆధ్వర్యంలో ప్రజలు చైతన్యవంతులై ఇటువంటి కొన్ని ప్రజోపయోగ కార్యక్రమాలను నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా రాజు పాకల గ్రామ సమీప ప్రధాన రహదారి నుండి సిరిపురం గ్రామం వరకు గల ప్రధాన రహదారిని కనిపించనీయకుండా పెరిగిన మొక్కలను గ్రామస్తులు స్వచ్ఛందంగా జంగిల్ కటింగ్ ద్వారా తొలగించుకోవడానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఇటువంటి కార్యక్రమాలతో రహదారి సమస్యకు చెక్ పెట్టినట్లు అయిందని ప్రతి ఒక్కరూ ఇటువంటి వారిని ఆదర్శంగా తీసుకుని పంచాయతీ పరిధిలోని అన్ని గ్రామాలలో ఇటువంటి సమస్యలను స్వచ్ఛందంగా పరిష్కరించుకునేందుకు ముందుకు రావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.

24 న మెగా ఆధార్ సేవల కోసం ప్రత్యేక శిబిరం

విశాలాంధ్ర - రంపచోడవరం : రంపచోడవరం ప్రజలు ఆధార్ కార్డులలో తప్పులు సరిచేసుకునే విధంగా ఈనెల 24 వ తారీకు బుధవారం మండల పరిషత్ అధికారి వారి కార్యాలయంలో మెగా ఆధార్ కార్డు మార్పులు చేర్పులు చేసే విధంగా ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్ పేర్కొన్నారు.